


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


**చైనాలో ఘోర అగ్నిప్రమాదం.. ఫ్యాక్టరీలో 28 మంది సజీవ దహనం**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 184 | శుక్రవారం 10- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




# కియా ఈవీ హబ్,

## విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్..

- ఏపీలో ఈవీ, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని విస్తరించాలని కియాకు లోకేశ్ ప్రతిపాదన
- విశాఖ పోర్టు సమీపంలో ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- కొరియన్ పెట్టుబడిదారులకు 3వ విధానంతో రక్షణ కవచంలా ఉంటామని భరోసా
- ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్, జాయింట్ ట్రెయినింగ్ అకాడమీల ఏర్పాటుకు సంసిద్ధత
- ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ ఏర్పాటు చేయాలని విదేశాంగ శాఖకు సూచన

2లో

# ఆస్తులపై ప్రజలకే..

# అధికారం

- వైసిపి పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భయాందోళనలు
- అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశాం
- దళారులతో పనిలేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు
- కులమత విద్వేషాలు రగిలించే వారిపట్ల జాగ్రతగా ఉండాల్సిందే
- బనగానిపల్లె సభలో సిఎం చంద్రబాబు నాయుడు

మిగతా2లో




గత వైసిపి పాలకుల నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందని విమర్శించారు. మాట వినని వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారని వ్యాఖ్యానించారు. బనగానపల్లెలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిపై ప్రజలకే హక్కు ఉండాలని స్పష్టం చేసిన సీఎం.. నంద్యాల,నందిపత్రిక

## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

- కళాకారులతో మాట్లాడినప్పడు వారి ఆరోగ్య సమస్యలు గుర్తించా
- అందుకే వారి ఆరోగ్యం కోసం ఉచిత వైద్య చికిత్స ఏర్పాటు చేశా
- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి



2లో

## 'ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు'..



- మెల్‌బోర్న్‌లో భారతీయుల సభలో ప్రశంసలు
- భారత్‌తో బంధం మరింత బలపడిందన్న వ్యాఖ్యలు
- 2023 అహ్మదాబాద్ పర్యటనను గుర్తు చేసిన ఆల్బనీస్
- క్లిష్ట పరిస్థితుల్లో ముందు స్పందించేది భారతీయులేనని కితాబు
- భారతీయుల వల్ల ఆస్ట్రేలియా బలమైన దేశంగా మారిందని వ్యాఖ్య

2లో

## దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

రాష్ట్రంలో రైతులకు నమ్మకం, భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తోందని ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

- రైతులకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు
- రానున్న సీజన్‌లో ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన
- రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు
- 11.53 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 95 శాతం చెల్లింపులు
- పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

మిగతా2లో




## బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి



- బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న నిధులు స్వచ్ఛమైనవి కావన్న కవిత
- ఆ డబ్బులు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చాయని ఆరోపణ
- ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరనని వ్యాఖ్య

## కడియం శ్రీహరిది కపట బుద్ధి..

11లో



## ప్రభుత్వ ఉద్యోగం కోసం దారుణం.. తల్లి హత్యకు రూ. 7 లక్షల సుపారీ ఇచ్చిన కూతురు!

11లో




# రుషికొండ భవనాలపై కీలక ప్రకటన..



- రుషికొండ భవనాలను ఇంకా ఎవరికీ కేటాయించలేదన్న ప్రభుత్వం
- పర్యాటక వినియోగంపై ప్రతిపాదనలు కోరిన ఏపీటీడీసీ
- ఈ అంశంపై హైకోర్టులో కొనసాగుతున్న విచారణ
- లీజు వ్యవహారంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని కోర్టుకు వెల్లడి

11లో

విశాఖపట్నంలోని రుషికొండపై నిర్మించిన వివాదాస్పద భవనాలను ఇప్పటివరకూ ఎవరికీ కేటాయించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భవనాలను పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు ఏ విధంగా వినియోగించాలనే అంశంపై ఆసక్తి గల సంస్థల నుంచి ప్రతిపాదనలను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) వెల్లడించింది. ఈ భవనాలను మరియు అక్కడ ఉన్న ఖాళీ స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూడో పక్షానికి లీజుకు ఇవ్వకుండా చూడాలని

# ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు



11లో

- విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు

# బాలికపై అత్యాచారం..

## జీవిత ఖైదు విధించిన ఏలూరు పోక్సో కోర్టు

- మైనర్‌పై లైంగిక దాడి, హత్యాయత్నం కేసులో నిందితుడికి జీవిత ఖైదు
- నిందితుడు వడ్లమూడి బాలకృష్ణకు రూ.35,000 జరిమానా
- 2015లో ద్వారకా తిరుమల మండలంలో జరిగిన దారుణ ఘటన

పదకొండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడి, హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి ఏలూరు



11లో



## మరో బోటు ప్రమాదం..

సముద్రంలో మంటలు అంటుకుని ఇద్దరు మత్స్యకారులకు తీవ్ర గాయాలు

11లో

# ఆస్తులపై ప్రజలకే అధికారం







భూమి ప్రజలదైతే పట్టా పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై గత ప్రభుత్వం తమ ఫొటోలు, పేర్లు ముద్రించడం సరైంది కాదన్నారు. ఫొటోల పిచ్చి పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు. జగన్ ఫొటోలతో ఉన్న పాత పట్టాదారు పాస్‌పుస్తకాలను రద్దు చేసి, ఇప్పుడు రాజముద్రతో పాస్‌పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సమస్యనూ పరిష్కరించే బాధ్యత తమదేనని చెప్పారు. దళారీ వ్యవస్థకు తావు లేకుండా గ్రామసభల్లోనే పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం.. 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్ భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం అని వివరించారు. రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి.. పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా? తల్లులంటే గౌరవం ఉండాలనే.. తల్లికి వందనం తీసుకొచ్చా. గొడ్డలి పార్టీ.. విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది తెదేపానే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నానని చంద్రబాబు అన్నారు. గ్రామసభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. బనగానపల్లె.. బ్రహ్మంగారు నడయాడిన పవిత్ర ప్రాంతమని పేర్కొన్న ఆయన, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి కంటే అరాచక పాలనే ఎక్కువగా కనిపించిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి విమర్శించారు. ఐదేళ్లలో రాయలసీమ కోసం వైసీపీ నేతలు ఏం చేశారో, తాము ఏం చేశామో ప్రజల సమక్షంలో చర్చకు రావాలని సవాల్ చేశారు. బనగానపల్లె బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని టీడీపీ ప్రభుత్వం ప్రారంభిస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని నిలిపివేసిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మళ్లీ తమ ప్రభుత్వం ఆ పనులను వేగవంతం చేసి బైపాస్ రోడ్డు నిర్మాణంలో 70 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే బనగానపల్లెలో 41 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేశామని మంత్రి వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేశారని బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించడం రాష్ట్రానికి లభించిన గొప్ప గుర్తింపని ఆయన అన్నారు. ప్రతి ధాన్యం బస్తాకు క్యూఆర్ కోడ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం, వాట్సాప్ ద్వారా ధాన్యం నమోదు వంటి సాంకేతిక సంస్కరణలు పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. గత సీజన్‌లో గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా వంటి అంశాల్లో ఎదురైన సమస్యలను గుర్తించి, ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. కన్నబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ధాన్యం సేకరణ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు కీలక భాగస్వాములని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చామని, రైతులకు సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్సెప్షన్) పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సూచిక పెరిగేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మన పనితీరు, పారదర్శకత, సేవా నిబద్ధతే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాయని, అదే మన పనితీరుకు నిజమైన నిదర్శనమని కన్నబాబు పేర్కొన్నారు. సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ.. దేశంలోనే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ధాన్యం సేకరణ జరిపిందని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ధాన్యం సేకరణను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తోందని సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు తెలిపారు. 2023?24తో పోలిస్తే ధాన్యం సేకరణ 74 శాతం పెరిగి, మొత్తం 74 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. ఖరీఫ్‌లో 63 శాతం, రబీలో 100 శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. ఈ విజయానికి అధికారులు, జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు, రవాణా సిబ్బంది సమష్టి కృషే కారణమని ఆయన అభినందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు, సకాలంలో సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఢిల్లీ రావు పేర్కొన్నారు.ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ (రీజినల్ ఆఫీస్ ఏపీ) విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం సేకరణలో అమలు చేస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మెరుగైన వరి పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉందని, 10 వేల మెట్రిక్ టన్నుల పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, ఇతర రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు. ఈ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ, రైస్ మిల్లర్లు సమష్టిగా కృషి చేశారని యాదవ్ అభినందించారు.కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా రైతులతో ఇంటరాక్ట్ అయ్యారు.. ప్రొక్యూర్మెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దృష్టికి రైతులు తీసుకొచ్చారు. బ్యాంకర్ల విషయం లో ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టి లో పెట్టి పరిష్కరిస్తామని, రైతులు చెప్పిన విషయాలు పరిగణలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ సత్యన్నారాయణ మాట్లాడుతూ... వేసే పంట రకాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ఇప్పుడు పండిస్తున్న వరి ధాన్యాలు మేలు రకానికి చెందడంతోపాటు అధిక దిగుబడిని ఇచ్చేవిగా ఉన్నాయన్నారు. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావం ఉండకపోవచ్చని, వేరే ప్రాంతాల్లో దీని ప్రభావం ఉండవచ్చన్నారు. ఎల్ నినోకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచార బులెటెన్స్ ను అందిస్తున్నామన్నారు. వరి ధాన్యం సేకరణలో ప్రతిభ కనబరచిన అధికారులను మంత్రి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సివిల్ సప్లైస్ నుపూరు అజయ్ కుమార్, కృష్ణా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్, వెస్ట్ గోదావరి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నెల్లూరు జాయింట్ కలెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రుషికొండ భవనాలపై కీలక ప్రకటన..

కోరుతూ జనసేన కార్పొరేటర్ పీవీఎన్ఎన్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వచ్చిన ప్రతిపాదనలను మంత్రివర్గ ఉపసంఘం సమీక్షించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ భవనాల విషయంలో పర్యావరణ మరియు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) నిబంధనల ఉల్లంఘన జరిగిందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ నిర్మాణాలను సవాలు చేస్తూ 2021లోనే టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఏపీటీడీసీ జూన్ 24న ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ), ఎకో-టూరిజం, హాస్పిటాలిటీ వెంచర్ల వంటి అంశాలపై తగిన సూచనలను కోరింది. చట్టపరమైన నిబంధనలకు కట్టుబడి, సుస్థిర పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఈ అంశంపై కోర్టులో విచారణ కొనసాగుతున్నందున, భవనాల కేటాయింపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం వెల్లడించింది. ఈ వివరాలను నమోదు చేసుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసాగిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం, పిటిషనర్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు. ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంలో ప్రైవేటీకరణకు తావు లేదు?రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు.ప్రస్తుతం కూడా 26 శాతం డీజిల్ బస్సులు హైర్ పద్ధతిలోనే?ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు.దేశవ్యాప్తంగా అమల వుతున్న కేంద్ర ప్రభుత్వ పథకం?విద్యుత్ బస్సుల ప్రవేశ పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా రూపొందించిన పథ కం కాదని, ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖఓ వ-ఃబీబ రావలిజీ రాఞఝవవఎవలో భాగమని తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా ఉన్న పట్టణాలకు సేవలు అందించేందుకు మొత్తం 10,000 విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా 22 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానంలో బస్సులు కేటాయించబడుతున్నాయని చెప్పారు. ద్వారా దేశవ్యాప్త టెండర్లు?విద్యుత్ బస్సుల కొనుగోలు, సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన దేశవ్యాప్తంగా పోటీ టెండర్లు నిర్వహిం చిందన్నారు. ఈ టెండర్లు విధానంలో జరిగాయని, ఇందులో బస్సులను సరఫరా చేసే సంస్థే బస్సులను సమకూర్చుతుందని, నిర్వహణ బాధ్యతతో పాటు డ్రైవర్లను కూడా సంస్థే సమకూర్చుకుంటున్నారు. అయితే బస్సులు నడిచిన కిలోమీటర్ల ఆధారంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు.

# కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో మాట్లాడిన సమయంలో వారు ఎదుర్కొంటున్న వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యే అవకాశం లభించిందన్నారు. వారి అసాధారణ నైపుణ్యం, అపారమైన ఓర్పు, వృత్తిపట్ల ఉన్న అంకితభావం ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కళాకారులు వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తమ చేతుల మీద మోస్తున్న కళాకారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని బలంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు. కళాకారుల సమస్యలను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి రాష్ట్రంలోని వివిధ హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారీ కళాకారులు, పశ్చిమ గోదావరి జిల్లాలోని సీతారాంపురం క్రోషే లేస్ కళాకారుల కోసం నిన్న(జులై 8న) వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు పవన్ చెప్పారు. ఈరోజు(గురువారం)జులై 9న ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి బొమ్మల కళాకారులు, కాకినాడ జిల్లాలోని ఉప్పాడ చేనేత కార్మికులు, కడప జిల్లాలోని మాధవరం చేనేత కార్మికులు, అనంతపురం జిల్లాలోని యాడికి చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ÷ఎలై 10న విజయనగరం జిల్లాలోని బొబ్బిలి వీణ కళాకారులు, అనకాపల్లి జిల్లాలోని ఎటికొప్పాక కళాకారులు, ఏలూరు జిల్లాలోని హ్యాండ్ నాటెడ్ వూలెన్ పైల్ కార్పెట్ కళాకారులు, మదనపల్లె చేనేత కార్మికుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, జులై 11న సత్యసాయి జిల్లాలోని ధర్మవరం చేనేత కార్మికులు, శ్రీకాకుళం జిల్లాలోని బుడితి ఇత్తడి కళాకారులు, కృష్ణా జిల్లాలోని పెడన బ్లాక్ కలంకారీ కళాకారులు, తిరుపతి జిల్లాలోని చెక్క శిల్ప కళాకారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏపీలోని మరిన్ని హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ఇదే తరహాలో వైద్య శిబిరాలను దశలవారీగా కొనసాగిస్తామని పవన్ చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన చోట నిపుణుల వైద్య సేవలు, నిర్ధారణ పరీక్షలు, తదుపరి చికిత్సకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి హస్తకళాకారుడు, ప్రతి చేనేత కార్మికుడు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'కళను గౌరవించడం అంటే కళాకారుడి శ్రమను గౌరవించడం. కళాకారుడి శ్రమను గౌరవించడం అంటే ఆయన ఆరోగ్యాన్ని కాపాడటం. కళాకారులు ఆరోగ్యంగా ఉంటేనే మన సంప్రదాయాలు, వారసత్వం భావితరాలకు సజీవంగా నిలుస్తాయి. కళను కాపాడాలంటే.. ముందు కళాకారుడిని కాపాడాలి' అని ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కియా ఈవీ హబ్, విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్..

ఏపీకి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సియోల్‌లో ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం కియా మోటార్స్‌తో పాటు దక్షిణ కొరియా ప్రభుత్వ ఉన్నతాధికారులతో కీలక సమావేశాలు నిర్వహించారు. ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చేందుకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, పలు వ్యూహాత్మక ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు.

**కియాతో ఉన్నత స్థాయి సమావేశం.. భారీ విస్తరణకు ఆహ్వానం**సియోల్‌లో కియా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) టే హన్ లీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అనంతపురంలో ఇప్పటికే విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కియా, రాష్ట్రంలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ), హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. కియా ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్న ప్లాట్‌ఫామ్ బియాండ్ వెహికల్ (పీబీవీ) వాహనాల ఉత్పత్తిని కూడా ఏపీలో చేపట్టాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లకు సులభంగా ఎగుమతులు చేసేందుకు వీలుగా విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ (కంప్లీట్లీ నాక్డ్ డౌన్) అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు, ఈ-జీఎంపీ ప్లాట్‌ఫామ్ కాంపోనెంట్లు, బ్యాటరీ సిస్టమ్‌లు, ఈవీ ఛార్జింగ్ ఎలక్ట్రానిక్స్ కోసం ఒక ఈవీ-కాంపోనెంట్ల తయారీ కేంద్రాన్ని, పవర్‌ట్రెయిన్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కోసం ఒక ఈవీ పవర్‌ట్రెయిన్ టెస్టింగ్ కేంద్రాన్ని కూడా స్థాపించాలని కోరారు.మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై కియా ప్రతినిధి టే హన్ లీ సానుకూలంగా స్పందించారు. 2017లో అనంతపురంలో అడుగుపెట్టి, 2019 నాటికి భారీ ఉత్పత్తి ప్రారంభించిన తీరును గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తమ సంస్థ ఈవీ, అటానమస్ మొబిలిటీపై దృష్టి సారించిందని, లోకేశ్ చేసిన తాజా ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**కొరియన్ పెట్టుబడిదారులకు 3ఎ భరోసా** అనంతరం మంత్రి లోకేశ్, దక్షిణ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న 3ఎ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, తూర్పు తీరంలో సురక్షితమైన, నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని, దీనివల్ల అంతర్జాతీయ సరఫరా శృంఖల (సప్లయ్ చైన్) నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పన్ను రాయితీలు, తక్కువ ధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమలకు అండగా నిలుస్తాయని తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి, సాంస్కృతిక బంధానికి పెద్దపీట** కొరియన్ సంస్థలు ఏపీకి రావడానికి ముందే, అక్కడి పని ప్రమాణాలు, భాష, సంస్కృతిపై స్థానిక యువతకు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. దీనికోసం దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖలు సంసిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేసేందుకు ఏపీలో ఒక కొరియన్ కల్చరల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. భారత్‌లోనే రెండో అతి పొడవైన తీరప్రాంతం, విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రధాన ఓడరేవులు, కొత్తగా రాబోయే నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల వల్ల ఏపీ తక్కువ ఖర్చుతో ఎగుమతులకు లాంచ్‌ప్యాడ్‌గా మారుతుందని లోకేశ్ వివరించారు. భారత్-కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుబంధంగా ఒక ప్రత్యేకమైన 'ఆంధ్రప్రదేశ్-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్' ఏర్పాటు చేయాలని, ఇరు ప్రాంతాల మధ్య వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. వాణిజ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి విశాఖపట్నం-బుసాన్/ఇంచియాన్ నగరాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, ఏపీలోని యూనివర్సిటీల్లో కొరియన్ భాషా కేంద్రాలు, డైరెక్ట్ ఎయిర్ కనెక్టివిటీకి చొరవ చూపాలని కోరారు.

## 'ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు'..

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ ఆస్ట్రేలియాకు నిజమైన మిత్రుడని, తనకు ఎంతో ఆప్తుడని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. ఎన్నో చారిత్రక కార్యక్రమాలకు ఈ స్టేడియం వేదికగా నిలిచిందని, కానీ భారతీయుల ఈ సమావేశం అత్యంత ప్రత్యేకమైందని అల్బనీస్ అన్నారు. ఈ సభలో కనిపిస్తున్న ఉత్సాహమే భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానిగా తాను రెండుసార్లు భారత్‌లో పర్యటించే అవకాశం దక్కిందని అల్బనీస్ గుర్తు చేసుకున్నారు. భారతదేశ అందాలు, ప్రజల ఆతిథ్యం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. 2023లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మోదీతో కలిసి రథంలో ప్రయాణించిన అనుభవాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. అప్పట్లో గుజరాత్‌లో చూసిన ఆప్యాయత, ఇప్పుడు ఈ సభలోనూ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. భారత సంతతి ప్రజలు ఆస్ట్రేలియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అల్బనీస్ కొనియాడారు. ఆరోగ్యం, ఐటీ వంటి రంగాల్లో తమ సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు విద్యా రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగా స్పందించి సాయం చేసేది భారతీయులేనని వెల్లడించారు.

భారతీయుల వల్ల ఆస్ట్రేలియా మరింత బలమైన, వైవిధ్యభరితమైన దేశంగా మారిందని అల్బనీస్ అన్నారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య బంధాన్ని మరింత బలపరిచే సజీవ వారధి భారత సంతతి ప్రజలేనని కొనియాడారు.

# మురుగు జలపాతం చూడండి.





## స్టేట్ బ్యాంక్ కాలనీ నుంచి బాలాజీ కాంప్లెక్స్ వెళ్ళే రహదారిలో.

## ఐటీఐ,పాఠశాల,ప్రజల ఇబ్బందులు.

## శానిటేషన్ మేస్త్రి,సిబ్బంది పట్టించుకోరా.

## రోడ్డుపై పొంగిపొర్లుతున్న మురుగు.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 9 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ నుంచి బాలాజీ కాంప్లెక్స్ కు వెళ్ళే అడ్డదారిలో మురుగు నీరు జలపాతంలా కనిపిస్తుంది.ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం సరిగా లేకపోవడం,శానిటేషన్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్నేళ్లుగా ఆ ప్రాంతంలో కాల్వ నిర్మాణాలు లేకపోవడంతో మురుగునీరు వల్ల సి.సి.రోడ్డు కింద మట్టి లేకపోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి.ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం చేపట్టాలని అప్పటి కౌన్సిలర్ పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చినా పలితం లేదు.ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటుచేసిన అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పట్టించుకోకపోవడం విశేషం.శానిటేషన్ సిబ్బంది,మేస్త్రి,సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ ప్రాంతంలో ఐటీఐ,ఒక ప్రవేటు పాఠశాల కు వెళ్ళే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.దగ్గరి రహదారి కావడంతో ప్రజలు ఇటువైపు వెళుతూ మురుగు నీరు ఉన్న వాహనాలతో అలాగే వెళుతున్నారు.మురుగునీరు ఇలా ఉంటే రోగాలు రావా.పట్టణంలో వర్షాకాలం ప్రధాన రహదారుల్లో పూడికలు తీస్తారు.సమస్యలు ఉన్న ప్రాంతంలో మాత్రం పట్టించుకోకపోవడం విశేషం.శానిటేషన్ లో అధికారులు,సిబ్బంది ఉన్నారా లేదా అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.



# ఏడీగా బాధ్యతలు స్వీకరించిన రమేష్..!





**కడప, బ్యూరో చీఫ్ జులై 9 నంది పత్రిక** సమాచార పౌర సంబంధాల శాఖ వైఎస్ఆర్ కడప జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా ఏ. రమేష్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఒంగోలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డిపిఆర్వోగా భాధ్యతలు నిర్వహించిన ఆయన.. పదోన్నతి పొంది అదే శాఖలో కడప ఏడి గా అధికార బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎడి రమేష్ మాట్లాడుతూ.. పదోన్నతిపై ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలో భాగస్వామ్యులే అని, ప్రభుత్వ ఆదేశాలు, ఆశయాలకు అనుగుణంగా, కార్యాలయ నియమ నిబంధనలకు గౌరవిస్తూ.. అందరూ కలిసికట్టుగా స్నేహపూర్వక వాతావరణంలో కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా డీఇఐఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు నూతన ఏడి కి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య, కృపాకర్, ఫోటోగ్రాఫర్ సొహైల్, టైపిస్టులు శ్రీవాణి, వర్ధిని, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు, వీరారెడ్డి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సుభాషిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు తనయుడు మృతి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 9 :** విద్యుత్ షాక్ రూపంలో ఓ రైతు తనయుడిని మృత్యువు కబలించింది. దీనితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్న సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్లపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సయ్యద్ షరీఫుద్దీన్ కుమారుడు హుస్సేన్ భాష( 16) నంద్యాలలో ఓ ప్రైవేట్ ఐటిఐ కాలేజీలో చదువుతూ ఉన్నాడు. షరీఫుద్దీన్ తనకున్న రెండు ఎకరాల పొలంలో గత నెల 23వ తేదీన నారుమల్లను పోశాడు. గురువారం నాడు నారు మడిని తడుపుకునేందుకు షరీఫ్ ఉద్దీన్, ఖలీల్ అహ్మదు హాషిన్ తోపాటు కొడుకు హుస్సేన్ భాష కూడా పొలానికి వెళ్ళాడు. స్టార్టర్ ను ఆన్ చేసేందుకు తండ్రి షరీఫుద్దీన్ ముందుకు వెళుతుండగా, తండ్రిని వారించి హుస్సేన్ భాష స్టార్టర్ ను ఆన్ చేసేందుకు వెళ్లాడు. అడప దడపాగా, కురుస్తున్న వర్షాల కారణంగా స్టార్టరు తడిసిపోయి ఉందని అక్కడికి వెళ్లిన వ్యక్తులు చెబుతున్నారు. హుస్సేన్ భాష స్టాటరు ను ఆన్ చేసేందుకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలింది. దీనితో ఎడమ చేయి కాలిపోయి హుస్సేన్ భాష అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందాడు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఏఎస్ఐ మహబూబ్బాషా, కానిస్టేబుల్ శివలింగం సంఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**పార్నపల్లెలో విషాదఛాయలు**

హుస్సేన్ భాష విద్యుత్ షాక్ వల్ల మృతి చెందాడని తెలియడంతో పార్నపల్లి గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి. తండ్రి షరీఫుద్దీన్ కు మొదటి భార్యకు ముగ్గురు ఆడపిల్లలు సంతానం కాగా, రెండవ భార్యకు హుస్సేన్ భాష ఒకడే సంతానం. తండ్రి తో పాటు పొలం వెళ్లి విగత జీవుడై హుస్సేన్ భాష ఇంటికి రావడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని సాయంత్రం పార్నపల్లి గ్రామానికి తీసుకొని వచ్చారు. విద్యుత్ ప్రమాద సంఘటన ఓ తల్లికి కడుపుకోతను మిగిల్చింది.

ఉన్న ఒక్క కొడుకు మృత్యువాత పడటంతో ఆ తండ్రి కూడా పుత్ర శోకంతో తలడిల్లిపోతున్నాడు. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు విద్యార్థి చేస్తున్నారు





# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు






**నంద్యాల ప్రతినిధి. జూలై 09. (నంది పత్రిక ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 78 వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు భాగంగా మహా ర్యాలీ, రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ర్యాలీ పద్మావతి నగర్ దలి నుండి ప్రారంభమై కల్పనా సెంటర్ వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ ఆంధ్ర ప్రదేశ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ జూలై 9 1949న ప్రారంభించి 77 వసంతాలు పూర్తిచేసుకుని 78వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా విద్యార్థులకు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఏబీవీపీ కేవలం విద్యారంగ సమస్యలపైనే కాకుండా దేశంలో మరియు విద్యార్థులలో దేశభక్తి సేవ భావాలు పెంపొందించే విధంగా అనేక కార్యక్రమాలను చేపడుతుందని జ్ఞానం శీలం ఏకత విద్యార్థులలో నింపుతూ స్వాతంత్రం తరువాత జాతీయ జెండా కోసం ప్రాణ త్యాగం చేసిన ఏకైక కార్యకర్త విద్యార్థి పరిషత్ కార్యకర్త అని తెలియజేయడానికి గర్వంగా ఉందని తెలియజేశారు.దేశ నిర్మాణంలో విద్యార్థి పాత్ర అతి ముఖ్యమైనది నాడు విద్యార్థి నేతలుగా ఉన్న ఎందరో నాయకులు నేడు దేశవ్యాప్తంగా అనేక రాజ్యాంగ ప్రజలలో బాధ్యతలు నిర్వహిస్తూ ఈ దేశ అవనతం కోసం పనిచేస్తున్నారని తెలియజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్చు పాల్గొని మాట్లాడుతూ తాను ఒకప్పటి విద్యార్థి పరిషత్ కార్యకర్తలని చెబుతూ విద్యార్థి పరిషత్ ఎంతో క్రమశిక్షణతో కలిగిన విద్యార్థులను తయారు చేస్తున్నారు కాను ఈరోజు సేవా కార్యక్రమాలు ఒకప్పటి విద్యార్థి పరిషత్ నాయకుడిగా నేర్చుకున్నాను అని తెలియజేశారు.తనకు విద్యార్థి పరిషత్ ఉన్న అనుబంధాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో మై భారత్ జిల్లాస్థాయి ఎంపిక మెంబర్ సాయినాథ్, పార్థు, నరేష్, నగర కన్వీనర్ మనేష్ నాయుడు, జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసింహ పలువురు పాల్గొన్నారు.

# 27 ఏళ్లకే ఏఎంసీ నంగునూర్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న పవన్ కుమార్

**సిద్దిపేట జిల్లా, నంగునూర్ జులై 09** రాజకీయాల్లో రాణించాలంటే డబ్బు, పలుకుబడి, రాజకీయ వారసత్వం తప్పనిసరి, అన్న భావన రోజు రోజుకు బలపడుతున్న,ఈ రోజుల్లో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకుడు , తన సేవా భావంతో ప్రజల మనసును గెలుచుకొని రాష్ట్రంలోనే అతి చిన్న వయసు 27 ఏళ్లకే నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ గా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సాదుల పవన్ కుమార్, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నరు. సాదుల పవన్ కుమార్

**పవన్ పాఠశాల నుంచే నాయకత్వ లక్షణాలు** సాదుల పవన్ కుమార్ నంగునూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి చదివిన పవన్ కుమార్,ఎంఏ సోషలాజీ( సమాజ శాస్త్రం) ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. పవన్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేసి పవన్ కుమార్ 2016లో ఎన్. ఎస్ యూ.ఐ కాలేజ్ అధ్యక్షులుగా. 2019లో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ గా 2024 లో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జనరల్ సెక్రెటరీగా పని చేశారు.వారి తండ్రి సాదుల ఆత్మరాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది,ఆయన సిద్దిపేట జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సాదుల రాణి, కాంగ్రెస్ పార్టీ నుంచి నంగునూర్ సర్పంచ్ గా ఎన్నికైన గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పవన్ కుమార్ ఉన్నారు. ఉపాధ్యాయులు,మరియు అధ్యాపకులు,చదువుతోపాటు సమాజంపై బాధ్యత కూడా చెప్పారని గుర్తు చేసుకుంటారు. “చదువుతోనే పేదరికం దూరం చేస్తుందని నమ్ముతారు“ విద్యార్థి దశ నుండే యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్న సాదుల పవన్ కుమార్.

**చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు** సాదుల పవన్ కుమార్, చిన్నప్పటి నుంచే సేవచేసే గుణం కలిగిన యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎవరికైనా కష్టం వచ్చిందంటే నేను ఉన్నాను. అన్న భావనతో అతనికి సహాయం చేయడం ఆయనకు అలవాటు.

**ఏఎంసీ వైస్ చెర్మన్ సాదుల పవన్ కుమార్ మాటల్లో**

నేటి యువతలో చాలామంది గ్రామాలు విడిచి పట్టణాలకు వెళ్లాలని భావిస్తారు. కానీ పవన్ కుమార్,మాత్రం తన గ్రామానికి సేవ చేయాలని అంకితభావంతో గ్రామ ప్రజల మధ్య ఉండి సేవ చేయాలని తపన కలిగిన యువ నాయకుడు. గ్రామ ప్రజలతో తోడుగా ఉంటే , తనకు నిజమైన ఆనందం ఉందని “ప్రజలే నా బలం బలగం “ అని చెబుతున్నారు. గ్రామ అభివృద్ధి కొరకు, సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కార్యకర్తలను కలుపు కొని ఎంతటి వారినైన సంప్రదించి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని, ముఖ్యంగా రైతుల అభివృద్ధికై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. డబ్బు లేకపోయినా రాజకీయ వారసత్వం లేకపోయినా ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తే విజయం సాధించవచ్చు అని, సాదుల పవన్ కుమార్అన్నారు. తన తండ్రి ఆత్మ రాములు ఆశయాలకు అనుగుణంగా అడుగు వేస్తూ పట్టుదలతో ఒక్కొక్క అడుగు వేసుకుంటూ ఏఎంసీ వైస్ చైర్మన్ పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నాను. అని ఈ రోజుల్లో అందరూ డాక్టర్ ఇంజనీరు టీచర్ కావాలనుకుంటారు.కానీ పవన్ మాత్రం ఒక మంచి నాయకుడు కావాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏమన్నా చేయాలంటే నాకు అర్థమైంది. ఏమిటంటే ఒక డాక్టర్ అయితే వారికి ప్రయోజనం, ఒక ఇంజనీర్ విదేశాలకు వెళ్తే తండ్రికి ప్రయోజనం, అదే ఒక టీచర్ అయితే వారికి వారి కుటుంబానికి ప్రయోజనం దాటి చేయటం లేదు. కానీ ఒక రాజకీయం తప్ప మన గ్రామానికి మన మండలానికి మన జిల్లాకు మన రాష్ట్రానికి ఏమన్నా చేయాలంటే విశాలమైన అవకాశాలు విస్తరణ అవకాశాలు ఒక రాజకీయాల్లో మాత్రమే సాధ్యమైతదని నమ్మిన వ్యక్తి పవన్.రాష్ట్రంలో అతి చిన్న వయసులో తనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి తనను ఎంపిక చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు సహకరించిన పెద్దలకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం.

**బేతంచెర్ల జులై 9 ( నంది పత్రిక ).** టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా డాక్టర్ అబ్దుల్ అలీం,డాక్టర్ ముర్తుజావలి అధ్యర్యంలో,బేతంచెర్ల మండలం ఆర్ ఎస్.రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, క్షయ వ్యాధి ని ముందుగా గుర్తించుటకు, రెండు వారలకు మించి దగ్గు ఉండటం,ఆకలి సరిగా లేకపోవడం, బరువు తగ్గటం, జ్వరం రావటం,రాత్రి పూట చెమటలు పట్టడం మొదలైన లక్షణాలు వున్నవారికి 95 మందికి ఎ క్రే తీయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సింధు, శివకుమార్,నరసింహ, రామాంజనేయులు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు స్కూల్ కిట్లు పంపిణీ మరిచారు.



**బేతంచెర్ల జులై 9 ( నందిపత్రిక ).** బేతంచర్ల మండలంలో ప్రస్తుతం విద్యా సంస్థలలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు కానీ, విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి విద్యార్థి కిట్లను మరిచారు అని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న.ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు.బేతంచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందాల్సిన విద్యార్థి కిట్లను బ్యాగ్స్ ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ కాకపోవడం పై, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా బేతంచెర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ నేపథ్యంలో బేతంచెర్ల పట్టణం మరియు గ్రామాల లోని పలు ప్రభుత్వ పాఠశాలలలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో, విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అవుతున్నప్పటికీ అనేకమంది విద్యార్థులకు, స్కూల్ కిట్లు పూర్తిస్థాయిలో అందలేదని గుర్తించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి సకాలంలో అందకపోవడం వల్ల, వారి చదువులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వారు అన్నారు. ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన స్కూల్ కిట్లను అత్యవసరంగా సరఫరా చేసి, విద్యార్థులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్,మధు, గౌరీ ఉదయ్,శివ,దేవరాజు, మధుశేఖర్,గోపి తదితరులు పాల్గొన్నారు.



## చెంచు గిరిజనుల కోసం ఎస్ఐఆర్ సహాయ కేంద్రం.

### ఫారాల పూరింపులో అండగా టిడిపి పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్.



**వెలుగోడు, జూలై 09 (నందిపత్రిక):** వెలుగోడు పట్టణంలోని చెంచు కాలనీ 101, 102వ బూత్‌ల పరిధిలో గురువారం ఎస్ఐఆర్ సహాయ కేంద్రం ఏర్పాటు చేసి గిరిజనులకు ఉచితంగా ఫారాల పూరింపు సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మోమిన్ రసూల్ మాట్లాడుతూ, చెంచు గిరిజనుల్లో చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఫారాల పూరింపులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి వద్దకే సేవలు అందించేందుకు ఈ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి అర్హుడి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు నరసింహులు, రాజేంద్రబాబు, బీఎల్ఏలు దర్జీ జఫీర్, ఖాదర్ భాష, పార్టీ నాయకులు బియ్యం ముర్తుజా,మరియు రామదాసు తదితరులు పాల్గొని గిరిజనులకు ఫారాల పూరింపులో సహాయం చేశారు. తమ కోసం ప్రత్యేకంగా ఎస్ఐఆర్ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన ఫారాలను నింపి అందిస్తున్న టిడిపి నాయకులకు చెంచు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



## అత్యంత ఎత్తైన యుద్ధ క్షేత్రంలో తొలి మహిళా అధికారి.. చరిత్ర సృష్టించిన కెప్టెన్ శివ చౌహాన్

భారత సైనిక చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖిస్తూ కెప్టెన్ శివ చౌహాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధ క్షేత్రమైన సియాచిన్ గ్లేసియర్‌లోని 'కుమార్ పోస్ట్'లో ఆపరేషనల్ విధుల్లో నియమితులైన తొలి మహిళా అధికారిగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన శివ చౌహాన్, 11 ఏళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోయారు.

తల్లి, సోదరి అండతో అనేక సవాళ్లను అధిగమించి, తన చిన్ననాటి కలను సాకారం చేసుకునే దిశగా సైన్యంలో అడుగుపెట్టారు. 2020లో సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన ఆమె, సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్బీ) నిర్వహించిన పరీక్షలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. అనంతరం చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకుని, 2021 మే నెలలో కార్ప్స్ ఆఫ్ ఇంజినీర్స్‌లో అధికారిగా నియమితులయ్యారు. కఠినమైన శిక్షణ అనంతరం 2023 జనవరి 2న కెప్టెన్ శివ చౌహాన్‌ను సుమారు 15,632 అడుగుల ఎత్తులో ఉన్న కుమార్ పోస్ట్‌లో మూడు నెలల కాలానికి నియమించారు.

# దళితుల సమస్యలు పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం






### రాష్టంలో రైతులను కూలీలుగా మార్చే కుట్ర కు తెర లేపిన కూటమి ప్రభుత్వం

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి

### దళిత సమస్యలపై సామాజిక శంఖారావం ప్రజాసంఘాలు పిలుపు

### ఈ నెల 16 నుండి దళిత వాడల బాటకు ప్రజా సంఘాలు శ్రీకారం

**నంద్యాల ప్రతినిధి. జూలై 09. (నంది పత్రిక ):** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివాసిత దళిత ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఉధృత పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి ప్రజాసంఘాల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 16 నుండి ఆగస్టు 24 వరకు దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కే వి పి ఎస్, సీఐటీయూ, డి వై ఎఫ్ ఐ, మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా దళిత వాడల బాటకు ప్రజా సంఘాలు శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని నరసింహయ్య భవన్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికీ దళితుల సమస్యల పరిష్కారంలో పాలకులు చిత్త శుద్ధితో పని చేయడం లేదని విమర్శించారు.దళితులు చనిపోతే వారికి అంతక్రియలు జరుపుకోవడానికి స్మశాన వాటికలు లేకపోవడం దురదృష్టకారమ్మన్నారు. ఒకవైపు భారత్ వెలిగిపోతుందని చెప్పుకొనే పాలకులకు దళితుల సమస్యలు కనపడక పోవడం విచారకరమన్నారు.దళితుల సంక్షేమం కోసం ముందుంటామని చెప్పుకునే పాలక పార్టీలు వారి సామజిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందరన్నారు. మతం పేరుతో మైనార్టీలపైన దాడులు జరిగితే కమ్యూనిస్టు లు తప్ప ఎవ్వరు మాట్లాడటం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, కే వి పి ఎస్ సీఐటీయూ డి వై ఎఫ్ ఐ ల ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై పోరాటానికి పిలుపునిచందన్నారు. సామజిక శంఖారావం పేరుతో దళిత వాడల్లో సమస్యల పై అధ్యయనం చేయాలని ప్రజా సంఘాల నాయకులకు,శ్రేణులకు పిలుపు నిచ్చారు. దళితుల స్మశాన వాటిక ల కోసం వచ్చిన జీవో లను మరుగున పెడుతున్నారని ఆయన విమర్శించారు

**రాష్టంలో రైతులను కూలీలుగా మార్చే కుట్ర**

పట్టాదారు పాసు బుక్ ల పంపిణికి సీఎం రావడం ఆశ్చర్యన్ని కలిగిస్తుందన్నారు.మీ భూమి.. మీ హక్కు పేరుతో రాష్ట్రంలో రైతుల భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు.రాష్టానికి 11 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రచారం చేస్తూనే అదే సమయంలో భూములను లాకొంటూ రైతులను కూలీలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్టానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి,ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి, పరిశ్రమలు వచ్చాయన్నది శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆయన విమర్శించారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే రిజర్వేషన్లు ఉండవని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం దళిత వర్గాల అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. సుప్రీం కోర్ట్ తీర్పు నిర్ణయం పై కేంద్ర ప్రభుత్వం ఫీల్ వేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత సామాజిక వర్గాలను మోసం చేస్తూ వారిని రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప వారి హక్కులను కాపాడటంలోనూ, సమస్యలను పరిష్కరించడంలో వైపల్యం చెందారన్నారు.

**దళితుల సమస్యలపై రాజకీయ అజెండాగా మార్చేలా పాలకులపై వత్తిడి తెచ్చేలా పోరాటాలు చేయాలని ప్రభాకర్ రెడ్డి అన్నారు.**

**సర్ ను వ్యతిరేకించాలి.** సర్ పేరుతో ఓటర్లను తగ్గించి వున్న ఓట్లను కొని శాశ్వతంగా అధికారంలో ఉండాలని నరేంద్ర మోడీ చూస్తున్నాడని, అందుకు రాష్టంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.సర్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ప్రభాకర్ రెడ్డి ప్రజలకుపిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి రాష్టాన్ని నరేంద్ర మోడీకి గుంపగుత్తగా అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**దళితవాడల్లో సమస్యలపై పోరాటాలు ఉధృతం.**

**డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న** దళితవాడల్లో సమస్యలపై పోరాటాలు ఉదృతం చేయాలని .డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న పిలుపునిచ్చారు.లి

లిఅంటరాని తనం వివిధ రూపాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉందని,వివక్షను రూపు మంపడానికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదన్నారు.ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు కుల వివక్ష కు ఆజ్యం పోస్తున్నాయన్నారు. సంస్కృతిక రంగంలో కూడా దళితులపైన కులవివక్ష జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పండుగల సందర్భంగా సంబరాల్లో .దళితులు పాల్గొన కుండా అగ్ర కులాలు తొక్కేస్తున్నాయని ఆరోపించారు.బీజేపీ ఆదేశాలను రాష్టంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పూర్తిగా మోస్తున్నాడన్నారు.బుసలు కొడుతున్న నాగుల రాష్టంలో, జిల్లాలో వివక్ష కొనసాగుతుందని,. అంబేద్కర్ కుల నిర్ములనకు వ్యతిరేకంగా పోరాడారని, కుల వివక్ష కు వ్యతిరేకంగా సమాజం యావత్ ఏకం కావాలని అప్పుడే వివక్షను రూపు మాపగలమని రామన్న పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితవాడలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ప్రకారం ప్రతి దళితుడికి 3 ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మతం మారితే రిజర్వేషన్లు దళితులకు వర్తించవని న్యాయ స్థానాలు తీర్పులు చెప్పడం బాధాకరమని, మతాలు మారితే కులాలు రూపు మాపలేమని చెప్పారు. ఆర్ ఎస్ ఎస్ భావజాలన్నీ టీడీపీ, జన సేనలు మోస్తున్నాయని విమర్దించారు.

ప్రశ్నించే వారి గొంతుక నొక్కే చర్యలు రాష్టంలో జరుగుతున్నాయని అందులో భాగంగానే ప్రశ్న రావణ్ పై ఉపా చట్టం ప్రయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్టంలో దళితుల కు కనీసం స్మశాన వాటికలు లేవన్నారు.కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎం. నాగేశ్వరావు, నరసింహ నాయక్, కెవి పి ఎస్ జిల్లా నాయకులు పుల్లా నరసింహ, జిల్లా కార్యదర్శి కే.రంగమ్మ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహులు డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు శివ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 19న బహుజన ఉద్యోగుల 'న్యాయభేరి' సభ

### జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ పిలుపు

### వెలుగోడులో గోడపత్రికల విడుదల

**వెలుగోడు, జులై 09 (నందిపత్రిక):** ఈ నెల 19వ తేదీన నిర్వహించబోయే "గ్రేటర్ రాయలసీమ బహుజన ఉద్యోగుల న్యాయభేరి" మహాసభను బహుజన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘు రాముడు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్. ఇమ్మానియేల్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన గోడపత్రికలను వారు సంయుక్తంగా విడుదల చేశారు.




**ప్రధాన డిమాండ్లు ఇవే...** ఈ సందర్భంగా రఘు రాముడు యాదవ్ మాట్లాడుతూ.. ఈ నెల 19న నంద్యాలలోని మూలమటం వద్ద గల గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ న్యాయభేరి సభ జరగనుందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, రాజకీయాల్లో సమాన వాటా, ఆర్థిక సమానత్వం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పొందుపరిచిన అంశాలు నేటికీ సక్రమంగా అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల హక్కుల సాధనకై ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు:

**రాజకీయ పరిరక్షణ: న్యాయ వ్యవస్థలో బీసీలకు తగిన స్థానం కల్పించాలి.**

**రిజర్వేషన్లు:** ప్రభుత్వ ఉద్యోగాల్లో చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటు, బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలి.రాయలసీమ గిరిజనులకు ప్రాధాన్యత: గ్రేటర్ రాయలసీమ పరిధిలో గిరిజనులకు 5 ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలి.శాశ్వత ఉద్యోగాలు: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను పక్కన పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షిస్తూ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఈ న్యాయభేరి సభకు ఉపాధ్యాయులు, బహుజన ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యేక దృష్టి సారించాం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం దేశ రాజధాని నుంచి భారత ఎన్నికల సంఘం సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ, పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కడప కలెక్టరేట్ బోర్డు సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, సంయుక్త కలెక్టర్ డా. నిధీ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, కడప ఆర్డీవో మురళి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ భారత ఎన్నికల సంఘం అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని తెలుపుతూ.. జిల్లాలో 18,96,231 మంది ఓటర్లు, 2,251 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, గణన పత్రాల పంపిణీ 99.76 శాతం, డిజిటలీకరణ 71.42 శాతానికి చేరుకుందన్నారు. ప్రక్రియ వేగవంతానికి 54 మంది అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులను నియమించి, గ్రామ, వార్డు సచివాలయాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వలసలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆన్‌లైన్ ద్వారా గణన పత్రాల సమర్పణకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రత్యేక పర్యవేక్షణతో నిర్దేశిత గడువులోగా నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



# పోరాట యోధురాలు విజయరాణి టీచర్ కు పదవి విరమణ సన్మానం

**నంద్యాల సిటీ బ్యూరో జులై 9 ( నంది పత్రిక )** నంద్యాల ఎస్పీజీ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్ లో 31 సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా సేవలందించి ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ ఉన్నత తరగతులలో ఉన్నత విద్యావంతులుగా ఎదుగుటకు పునాదివేసిన అలుపెరుగని, అవిశ్రాంత, పోరాట యోధురాలు విజయరాణి టీచర్ కు పదవీ విరమణ సన్మానం చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విజయ రాణి తన 31 సంవత్సరాలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలి గాకొనసాగుతూ పదవీ విరమణ గావించడం చాలా బాధాకరం అన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఎస్పీజీ ఎయిడెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో 2018 సంవత్సరంలో అర్హత లేనివారికి పదోన్నతులు ఇవ్వడం, పదోన్నతి పోస్టింగులు ఇవ్వడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం కావడం జరిగింది. అందులో భాగంగా స్కూల్ అసిస్టెంట్ బయాలజీలో పదోన్నతి కల్పించిన విద్యాశాఖ అధికారులు, మేనేజ్మెంట్ వారు కలిసి పోస్టింగ్ ఇచ్చే క్రమంలో తమకు అనుకూలమైన కొంతమందికి లబ్ధి చేకూర్చేందుకు చేసిన తప్పుడు పనులవల్ల ఏపీ హైకోర్టులో కేసులు వేయడం జరిగింది. గత ఏనిమిదేళ్ళుగా హైకోర్టులో కేసు కొనసాగుతున్నది. నేటికి తుది తీర్పు రాకపోవడం వల్ల ఎస్జీటీ హోదాలోనే పదవీ విరమణ పొందారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్ విజయ రాణి పదోన్నతి తర్వాత ఇచ్చే పోస్టింగ్ విషయంలో తనకు జరుగుచున్న అన్యాయాన్ని గుర్తించి, వాస్తవ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని న్యాయం కోసం పోరాడితే, ఏకంగా విద్యాశాఖకు సరెండర్ చేస్తూ ఐదున్నర నెలలు పాఠశాలల్లోకి రానివ్వకుండా, తనకంటే 8 సంవత్సరాల జూనియర్ టీచర్ని స్కూల్లో ఉంచి అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో నలుగురిపై నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు కూడా నమోదైంది.



అయినను మొక్కవోని ధైర్యంతో బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి అధికారులను ఒప్పించి మరల ఎస్పీజీ మోడల్ ప్రైమరీ స్కూల్లోనే పోస్టింగ్ వచ్చేలా చేసుకుని పెండింగ్లో ఉంచిన ఐదున్నర నెలల జీతభత్యాలు అందుకోవడం తన మొదటి విజయంతో విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. కానీ తన చిరకాల వాంఛ స్కూల్ అసిస్టెంట్ బయాలజీ పదోన్నతి స్థానం అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ నంద్యాలలో పోస్టింగ్ ఇవ్వకుండా అన్యాయం చేశారనే న్యాయపోరాటంలో భాగంగా ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తున్నది కానీ ఇంకా తుది తీర్పు రాకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఏది ఏమైనా వారు సర్వీస్ లో ఉండగా పదోన్నతి లభించకపోవడం విద్యాశాఖ అధికారులు చేసిన కుట్రగా మేము భావిస్తున్నాం. న్యాయస్థానంలో వారికి న్యాయం జరుగుతుందని ఆ హోదాకు సంబంధించి 2018 సంవత్సరం నుండి రిటైర్ అయ్యేంతవరకు ఫైనాన్స్ బెనిఫిట్స్ అన్నియు అందుతాయని భావిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బహుజన టీచర్స్ ఫెడరేషన్ యొక్క పోరాటం కొనసాగిస్తామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బహుజన్ టీచర్స్ ఫెడరేషన్ కీలక సభ్యులు జయపాల్, మహమ్మద్ రఫీ, చెన్నయ్య, ఓబయ్య, మంజులవాణీ, దస్తగిరమ్మ, హిల్డా సిసిల్యా, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

### వాణిజ్య సముదాయాల పరిశుభ్రతలో షరాఫ్ బజార్ ఆదర్శం

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగర పరిధిలోని కేసీ కెనాల్ బండ్‌పై ఉన్న ఆక్రమణలను సంబంధిత వ్యక్తులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో నగరపాలక వాటిని తొలగించే చర్యలు చేపడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. గురువారం ఆయన జొహరాపురం నుంచి ఆనంద్ టాకీస్ సమీపం వరకు కేసీ కెనాల్‌కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, గుర్రపు డెక్క (హార్స్‌టెయిల్) మొక్కలను పరిశీలించి, వాటి తొలగింపునకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు సమన్వయంతో కేసీ కెనాల్ పరిసరాలను మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గుర్రపు డెక్క (హార్స్‌టెయిల్) మొక్కల తొలగింపు పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆ పనులు పూర్తయ్యే వరకు దోమల నివారణ కోసం డ్రోన్ ద్వారా లార్వీసైడ్ మందును పిచికారీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కేసీ కెనాల్ బండ్‌పై ఆక్రమణలు ఏ పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేసిన కమిషనర్, సంబంధిత వ్యక్తులు వెంటనే స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో నగరపాలక సంస్థ స్వయంగా ఆక్రమణలను తొలగించి, అక్కడ ఉన్న సామగ్రిని స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్, షరాఫ్ బజార్‌లో ప్రతి వాణిజ్య దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి పరిశుభ్రతను పాటిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. షరాఫ్ బజార్‌ను ఆదర్శంగా తీసుకుని నగరంలోని ప్రతి వాణిజ్య దుకాణదారుడు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటరీ సూపర్వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జిలాని, నాగేశ్వరరావు, ఫరూక్, హుస్సేన్, అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రక్షణగా కూటమి ప్రభుత్వం..

# భూ వివాదాల పరిష్కారమే లక్ష్యం

**గత ప్రభుత్వ 'ల్యాండ్ టైటిలింగ్' నల్ల చట్టం రద్దు**

**సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫోటోల పిచ్చికి స్వస్తి**

**రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ బనగానపల్లెలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**నంది పత్రిక కల్లూరు** రైతుల భూములకు భద్రత కల్పించడమే కాకుండా, భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలో నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ భూరక్షణ చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) రద్దు చేశామని ప్రకటించారు. ప్రజల ఆస్తులను కాజేసేలా, సమస్యలను మరింత జఠిలం చేసేలా గత ప్రభుత్వం తెచ్చిన ఈ నల్ల చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూకటివేళ్లతో సహా పెకిలించివేసిందని గుర్తుచేశారు.



**ఫోటోల పిచ్చికి స్వస్తి..** అధికార రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు గత పాలకుల అధికార మదంతో సర్వే రాళ్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి ఫోటోలను ముద్రించుకున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ ఫోటోల పిచ్చిని రద్దు చేసి, ఇప్పుడు ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతి రైతుకు జారీ చేస్తోందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని, 'రైతే రాజు' అనే విషయాన్ని తెలుగుదేశం పార్టీ (కూటమి ప్రభుత్వం) మరోసారి నిరూపించిందని ఆయన పునరుద్ఘాటించారు.

**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం** అంతకుముందు, బనగానపల్లె చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హెలిప్యాడ్ వద్ద ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడంలో కూటమి ప్రభుత్వం 100 శాతం విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కుటిల ఎత్తుగడలను తిప్పికొట్టి, రైతులకు నిజమైన భూ హక్కులను కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి

### ఓటర్లకు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి

### ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన 234, 235, 236, 246 పోలింగ్ కేంద్రాల పరిధిలోని పాతబస్తీ గడ్డ స్ట్రీట్, నాగలకట్ట, ఈద్గా వీధి తదితర ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మైక్ ద్వారా ఇంటింటికీ తిరుగుతూ ఎస్ఐఆర్‌పై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ ఆవశ్యకతను వివరించారు. అలాగే ఈ నెల 11, 12 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. మరో నాలుగు రోజుల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగియనున్నందున ఓటర్లు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందుకున్న వారు దానిని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని తెలిపారు. ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ ముద్రించి ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్యూమరేషన్ ఫారం అందుకోకపోతే, భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఓటరు గుర్తింపు (ఈపిక్) సంఖ్య నమోదు చేయడం ద్వారా సంబంధిత బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం బీఎల్‌వోను సంప్రదించి ఎన్యూమరేషన్ ఫారం పొందాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారానికి పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు ప్రతిని జతచేసి, 2002 సంవత్సరపు ఓటరు వివరాలు లేదా అందుబాటులో లేకపోతే ఓటరు పూర్వికుల ఓటరు వివరాలను నమోదు చేసి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు ఈ నెల 11, 12 తేదీల్లో (శనివారం, ఆదివారం) అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం అందని వారు, ఫారం అందినా ఇంకా బీఎల్‌వోకు సమర్పించని వారు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకుని తమ ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా పోలింగ్ కేంద్రాల్లోనే అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ ఓటు హక్కు వినియోగించుకున్నారో అదే పోలింగ్ కేంద్రానికి పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, 2002 సంవత్సరపు ఓటరు వివరాలు లేదా ఓటరు పూర్వికుల వివరాలతో వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఈఆర్వో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్లు మంజూర్ బాషా, వాజిద్, మన్సూర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నంబర్ 1706 లోని 333 ఎకరాల

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి



### ఏఐకేఎంఎస్ డిమాండ్

### వెలుగోడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట వందలాది మందితో భారీ ధర్నా

**వెలుగోడు, జులై 09నంది పత్రిక:** వెలుగోడు గ్రామ పొలిమేరలోని సర్వే నెంబర్ 1706 లో ఉన్న 333.59 ఎకరాల ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకుని, భూమి లేని నిరుపేదలకు పంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం (09.07.2026) నాడు వెలుగోడు పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సుమారు వంద మందితో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కే. శ్రీనివాసులు గౌడ్‌కు అందజేశారు.

**భూస్వాముల చేతుల్లో ప్రభుత్వ భూములు: వై. నరసింహులు** ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై. నరసింహులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గతంలో జరిగిన భూపోరాటాల వల్లే భూసంస్కరణ చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. అయితే, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు చెబుతున్నట్లుగా... రాష్ట్రంలో కేవలం కొంతమందికి మాత్రమే భూములు దక్కాయని, లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఇంకా భూస్వాములు, పెత్తందార్ల ఆక్రమణల్లోనే మగ్గుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ లెక్కలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నప్పటికీ, అధికారులు వాటిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు**

వెలుగోడు సర్వే నెంబర్ 1706 లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా ఉన్నా, అధికారులు కనీసం పరిశీలన కూడా చేయకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కొందరు స్వార్థపరులు, భూ అక్రమార్కులు ఈ భూములను తమ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు.

**ప్రధాన డిమాండ్లు:**

సర్వే నెంబర్ 1706 లోని భూములను అక్రమార్కుల నుండి తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి, ఒక్కో కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేయాలి.

నివాస స్థలాలు లేని పేదలను గుర్తించి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మిగిలిన స్థలాలను ఇళ్ల పట్టాలుగా మంజూరు చేయాలి.

డిమాండ్లు నెరవేర్చని యెడల, రాబోయే రోజుల్లో పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని నరసింహులు హెచ్చరించారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు** ఈ నిరసన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి. ఆనందరావు, జిల్లా కోశాధికారి కే. లాలూ నాయక్, జిల్లా నాయకులు ఆర్. శివ, వెలుగోడు మండల నాయకులు వడ్ల హుస్సేన్, ఎం. నాగస్వామి నాయక్, నాగరాజు, చిన్న అప్సరునిసా, ఎస్. రమణయ్య, పద్మావతి, బసిరున్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నిరుపేదలు పాల్గొన్నారు.



## ప్రజా అంకితం తెలుగు దినపత్రిక ఎడిటర్ పెరుమాళ్ళ జయరాజు జ్యోతి, ల కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు



**జూపాడుబంగ్లా: జులై: 9: (నంది పత్రిక)** మండల పరిధిలోని సి ఎస్ ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా వై యస్ . గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా అంకితం తెలుగు దిన పత్రిక పెరుమాళ్ళ జయరాజు, జ్యోతి ల కుమార్తె జ్యేష్ట పుత్రిక,మేరీ . అశ్వినీ, ఈశ్వర్ కాంత్ ల వివాహ వేడుకలో పాములపాడు మాల మహానాడు జాతీయ రాయలసీమ అధ్యక్షుడు కలబండి అంకన్న మరియు జూపాడుబంగ్లా మాల మహానాడు ఎర్రన్న , ప్రజా అంతికితం సబ్ ఎడిటర్ యమ్మని.శివ సోషల్ మీడియా ప్రతినిధి శ్రీకాంత్ పెరుమాళ్ళ దాసు పాల్గొని నూతన వధూవరులకు అంబేద్కర్ చిత్ర పటం బహుమతిగా ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. వచ్చిన వారందరికీ తేనెటి విందు ఇవ్వడం జరిగింది.

## సి ఎం చేతులమీదుగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**బనగానపల్లె జులై 9నందిపత్రిక** మీ భూమి మీ హక్కు పథకం కింద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనగానపల్లిలో రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టా దారు పుస్తకాలను పంపిణీ చేశారు. బనగానపల్లె లో గురువారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రతీ నెలా 9 తేదీన రీ సర్వే ప్రక్రియ పూర్తైన గ్రామాల్లో రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్న సీఎం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 6867 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేసి 29 లక్షల పట్టా దారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కూటమి ప్రజా ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 9,929 గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేసి 64,43 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్న ప్రభుత్వం బనగానపల్లిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డిశబరి, జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.




## జూలై 11 జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి:

### ఎస్సై వి.మణి కంఠ, బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్



**నందికొట్కూరు జులై 9(నంది పత్రిక )** జూలై 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అనువైన కేసులను పరిష్కరించుకునేందుకు సంబంధిత పక్షాలు ముందుకు రావాలని బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ వి.మణికంఠ విజ్ఞప్తి చేశారు.లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన, పరస్పర అంగీకారంతో, ఎలాంటి దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ లేకుండా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో సమయం, ధనం ఆదా కావడంతో పాటు ఇరు పక్షాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రాజీకి అనువైన కేసుల పక్షాలు జూలై 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు తప్పకుండా హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన... చల్లా శ్రీలక్ష్మి

### చల్లా శ్రీలక్ష్మి ని చూసేందుకు అభిమానుల సందడి

**కొలిమిగుండ్ల జులై 9నందిపత్రిక** కొలిమిగుండ్ల మండలం ఉమ్మాయిపల్లె గ్రామానికి చెందిన శ్రీ మొలక చంద్రకళావతి– శ్రీ మొలక గుర్నాథ్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు, నూతన గృహప్రవేశం కార్యక్రమానికి స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి గురువారం హాజరై, నూతన గృహంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని, నూతన ఇంటిలోకి ప్రవేశించిన శ్రీ గురునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో బంధువులతో కలిసి మాట్లాడి, వారి అతిథి మర్యాదలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న శ్రీలక్ష్మిని చూసేందుకు ఆమెతో మాట్లాడేందుకు గ్రామజనాలు బారులు తీరారు.ఈ కార్యక్రమంలో, హర్షవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చల్లా శ్రీలక్ష్మీ అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# కర్నూలు విమానాశ్రయ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలపై

## 'ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ' ఉన్నత స్థాయి సమీక్ష



### సమీక్ష లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వెంకటనారాయణమ్మ విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ, అత్యవసర వైద్య సదుపాయాలపై సానుకూల స్పందన

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు విమానాశ్రయ (ఓర్వకల్లు) పరిసరాల పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాల మెరుగుదల మరియు మౌలిక వసతుల కల్పనపై గురువారం కలెక్టరేట్ సభాభవనంలో "ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ" సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వెంకటనారాయణమ్మ పాల్గొని, విమానాశ్రయ అధికారులతో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రతినిధులు పలు కీలక విజ్ఞప్తులను డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. రక్షణ చర్యల కొరకు భూసేకరణ: అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా 'క్రాష్ గేట్–10' ద్వారా క్రాస్ ఫైర్ టెండర్ (సి ఎఫ్ టి) ఫైర్ ఇంజన్ సులువుగా కదిలేందుకు అదనంగా 3 ఎకరాల భూమి అవసరమని ఎయిర్‌పోర్ట్ అధికారులు కోరారు. దీనితో పాటు విమానాశ్రయ విస్తరణకు సంబంధించి మరో 38.5 ఎకరాల భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని విన్నవించారు.

వ్యర్థాల నిర్వహణ యార్డు : డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐ+జూా) నిబంధనల ప్రకారం.. తనిఖీ అనంతరం సూచించిన వేస్ట్ డిస్పోజల్ యార్డ్ నిర్మాణానికి భూమిని గుర్తించినప్పటికీ, ఇంకా భూమి బదిలీ ప్రక్రియ పూర్తి కాలేదని అధికారులు డిఆర్ఓ దృష్టికి తెచ్చారు.పర్యావరణం – కాలుష్య నియంత్రణ: ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఓపెన్ బ్లాస్టింగ్ కారణంగా విపరీతంగా దుమ్ము, ధూళి చేరుతోందని, దీనివల్ల విమానాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు 'జంగిల్ క్లియరెన్స్' (పొదలు, పిచ్చిమొక్కల తొలగింపు) చేపట్టాలని కోరారు. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు: కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిబంధన (ఎస్ ఓ 988) ప్రకారం విమానాశ్రయ పరిధికి అత్యంత సమీపంలో ఎత్తైన చెట్లు పెంచడం గానీ, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం గానీ చేయకూడదని.. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అత్యవసర వైద్య, అగ్నిమాపక సదుపాయాలు: విమానాశ్రయంలో ప్రయాణికులకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక అంబులెన్స్‌ను కేటాయించాలని, ప్రమాదాల నివారణకు జిల్లా అగ్నిమాపక శాఖ నుండి డొమెస్టిక్ ఫైర్ టెండర్ సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు కోరిన అన్ని అంశాలపై డి ఆర్ ఓ సానుకూలంగా స్పందించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కర్నూలు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం..!!




### ఎన్‌కార్డ్ సమావేశంలో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ స్పష్టం "డ్రగ్స్ రహిత కడప జిల్లా" మార్పు కోసం సమష్టి కార్యాచరణ ఈగిల్ హెల్ప్ లైన్ నెంబర్ 1972, పోలీసు అత్యవసర సేవలు 112 సద్వినియోగం. చేసుకోవాలి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టి కడప జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు సంయుక్తంగా అధికారులను ఆదేశించారు.కడప కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా మాదకద్రవ్యాల సమన్వయ కేంద్రం( ఎన్ సి ఓ ఆర్ డి) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరై.. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు శాఖతో పాటు రెవెన్యూ, ఎక్సైజ్, విద్య, అటవీ, వ్యవసాయ, రవాణా, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువతను వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల సమన్వయ కేంద్రం( ఎన్ సి ఓ ఆర్ డి) బహుళ శాఖల సమన్వయ వ్యవస్థగా.. మాదకద్రవ్యాల ఉత్పత్తి, అక్రమ రవాణా, విక్రయం, వినియోగం వంటి అంశాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ, విద్య, అటవీ, రైల్వే, ఆరోగ్య తదితర శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్‌కార్డ్ ( ఎన్ సి ఓ ఆర్ డి) సమావేశాలు నిర్వహించడం, ప్రత్యేక ప్రణాళికలతో డ్రగ్స్ వాడుక నియంత్రణకై విస్తృత చర్యలు చేపడుతున్నామన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, వారికి వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా చికిత్స, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. వినియోగదారులను గుర్తించేందుకు పరీక్షా పరికరాలను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో 581 ఈగిల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాజాత బృందాల ద్వారా 283 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో విశేష ఫలితాలు సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా అవగాహన కార్యక్రమాల నిర్వహణలో కడప జిల్లా ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... మన జిల్లాలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు 83 మాదకద్రవ్యాల కేసులు నమోదు చేసి, 263 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో 185 కిలోల గంజాయి, 2,006 మత్తు మాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.జిల్లాలో 170 మాదకద్రవ్యాల వినియోగ కేంద్రాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో 'సురక్షిత విద్యాలయ ప్రాంతం' కార్యక్రమం కింద విస్తృత తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన పాన్ మసాలా, చిరు దుకాణాలపై 1,628 కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు వివరించారు. గంజాయి అక్రమ రవాణా, సాగును అరికట్టేందుకు ప్రతిరోజూ డ్రోన్ నిఘా, జిల్లాలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో పోలీసురైల్వే సంయుక్త తనిఖీలు, ఏడు ప్రాంతాల్లో డైనమిక్ తనిఖీ కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేక డీకాయ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు. అలాగే జిల్లాలోని 35 నిర్జన భవనాలను భౌగోళిక గుర్తింపుతో నమోదు చేసి, వాటిపై నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. .మాదకద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు ఈగిల్ హెల్ప్ లైన్ నెంబర్ 1972 లేదా పోలీసు అత్యవసర సేవ 112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమాజం మొత్తం భాగస్వామ్యంతోనే డ్రగ్స్ రహిత కడప లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు.అనంతరం జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణలో.. జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో "ఈగిల్ టీమ్" చేపడుతున్న అవగాహన పెంచే పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఈగిల్ విభాగం అధికారి అయూబ్ ఖాన్, డ్రగ్ డీ–అడిక్షన్ అధికారి ఆశా, దాదాస్ కేంద్రం ప్రతినిధి సౌమ్య, డీఎస్పీ బాలస్వామిరెడ్డి, నార్కోటిక్స్ నియంత్రణ బృందం అధికారులు, ఎక్సైజ్ శాఖ, విద్యాశాఖ, రైల్వే పోలీసు (జీఆర్పీ), రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# ముఖ్యమంత్రి సభకు వెళ్లకుండ ప్రజాసంఘాల నాయకుల అరెస్టు

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు ప్రజాసంఘాల నాయకులు

**కోవెలకుంట్ల జులై 9నందిపత్రిక** బనగానపల్లెకు పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా ఉద్యమకారులు నిరసనలు చేస్తారని ముందుగానే భావించి ఉద్యమకారులైన సిపిఎం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఇటువంటి అరెస్టులు ప్రజాస్వామ్యంలో సరైనదికాదని సిపిఎం పార్టీ నాయకులు సుధాకర్, కరీం బాషా, దేవరాజులు తమ అసహనాన్ని వెలిబుచ్చారు.



# 22ఏ సంకెళ్లు తెంచిన ప్రభుత్వం... గుటుపల్లి రైతుల ఆనందం

**2,074 ఎకరాలకు విముక్తి..**

**897 మంది రైతాంగానికి ఊరట**

**బనగానపల్లెలోని 101 ఎకరాలకూ మోక్షం**

**తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తి చేయించిన సీఎం చంద్రబాబు**

**22ఏ జాబితా తొలగింపు ఉత్తర్వులను రైతులకు అందించిన ముఖ్యమంత్రి**

**బనగానపల్లె, జూలై09(నంది పత్రిక):-** నంద్యాల పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందలాది రైతులకు ఊరట కలిగించారు. వేలాది ఎకరాలను 22-ఏ నుంచి విముక్తి కలిగించారు. అలాగే మరో 100 ఎకరాలను చుక్కల భూమి జాబితా నుంచి తప్పించారు. మూడు నెలల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించాలని గతంలోనే అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు.. రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టారు. నంద్యాల పర్యటనలో భాగంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ప్రక్రియను దగ్గరుండి చేయించి.. చిక్కుల్లో ఉన్న భూములకు విముక్తి కల్పించి... రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు. సీఎం చంద్రబాబు గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. ఈ పర్యటన సందర్భంగా మూడు నెలల క్రితం డోన్ పర్యటనలో తనను కలిసిన బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామ రైతులను బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించుకున్నారు. ఈ ఏడాది మార్చి 9వ తేదీన డోన్ పర్యటన సందర్భంగా గుటుపల్లి రైతులు సీఎం చంద్రబాబును కలిసి తమకు చెందిన భూములను 22-ఏ జాబితాలో కలిపారని... వాటికి విముక్తి కల్పించాలని కోరారు. మూడు నెలల క్రితం తాను స్వీకరించిన అర్జీని పరిశీలించి పరిష్కరించమని ఆదేశించానని.. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టామని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన బేతంచర్ల రైతులతో ముఖ్యమంత్రి చెప్పారు. సదురు భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ముఖ్యమంత్రి జిల్లా రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి తనకు అధికారిక తొలగింపు ఉత్తర్వులు ఇంకా అందకపోవడంతో ఆన్‌లైన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభం కాలేదని జిల్లా రిజిస్ట్రార్ వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా కలెక్టర్ తొలగింపు ఉత్తర్వులను జిల్లా రిజిస్ట్రార్‌కు అందజేశారు... వాటిని స్వీకరించిన జిల్లా రిజిస్ట్రార్ త్వరలోనే ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్య మంత్రికి చెప్పారు. త్వరలో కాదు ఇప్పుడే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రావడంతో అక్కడిక్కడే జిల్లా రిజిస్ట్రార్ సంబంధిత భూములను 22ఏ నుంచి తొలగించారు. దీంతోపాటు.. మరో అర్జీని క్లియర్ చేశారు. బనగానపల్లెకు చెందిన 101 ఎకరాలను కూడా చుక్కల భూమి జాబితా నుంచి జిల్లా రిజిస్ట్రార్ తప్పించారు. ఈ భూములకు విముక్తి కలగడంతో బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతులకు ఊరట లభించింది. ఈ రైతులకు చెందిన 2,074 ఎకరాలు 22-ఏ నుంచి విముక్తి పొందాయి. అలాగే బనగానపల్లెకు చెందిన 23 మంది రైతుల 101 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి బయటపడ్డాయి. ఈ మేరకు సదురు భూములను 22-ఏ నుంచి విముక్తి కల్పించామన్న ఉత్తర్వులను ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు అందించారు. తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూముల్ని వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా 22ఏ జాబితాలో చేర్చడంతో వ్యవసాయ రుణాలు పొందలేక, రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక, ఇతర భూ లావాదేవీలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. తమ సమస్య ఇంత త్వరగా పరిష్కారం అవుతుందని తాము ఊహించలేదని... అది స్వయంగా ముఖ్యమంత్రి ఈ తరహాలో చొరవ చూపుతారని తాము ఊహించ లేదని రైతులు చెప్పారు. తమ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు వివరించారు.. దశాబ్దాల తరబడి పెండింగులో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం.. బేతంచర్ల భూముల తరహాలోనే రాష్ట్రంలో మరిన్ని భూ వివాదాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెడుతోంది. ఇప్పటికే తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుంది గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపింది.

ఇప్పుడు బేతంచర్ల మండలం గుటుపల్లి రైతులకు కూడా అదే తరహాలో ప్రభుత్వం న్యాయం చేసింది. రీ సర్వే పేరుతో భూములను గత ప్రభుత్వం 22-ఏలో చేర్చి రైతులకు తెచ్చిపెట్టిన ఇబ్బందులను ప్రజాప్రభుత్వం తొలగి స్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటోన్న నిర్ణ యాలతో 22ఏ నుంచి లక్షలాది ఎకరాలకు విముక్తి కలిగి... వేలాదిమంది రైతుల కళ్లలో సంతోషాన్ని నింపుతోంది. 2019-24 మధ్యనున్న ప్రభుత్వం చేసిన నిర్వాకంతో భూమి తమ పేరుమీదే ఉన్నా దానిని అమ్ము కోలేక, అవసరమైన సమయంలో రుణాలు పొందలేక రైతులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఇలా ఉన్న సమస్యల్లో అత్యధిక శాతం గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఉత్పన్నమైనవే. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి రెవెన్యూ ప్రక్షాళన మీద దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటోంది.

గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలను కొత్తవి ముద్రించి ఇవ్వడం తోపాటు... సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ సమస్య లను పరిష్కరిస్తోంది. అన్ని రకాల పరిశీలనలు జరిపించి నిషేధిత 22-ఏ జాబితాలో చిక్కుకున్న భూముల్ని విముక్తి చేస్తూ ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కల్పిస్తోంది.

# 'మీ భూమిమీ హక్కు'తో రైతులకు భూ హక్కుల భరోసా





**పారదర్శక భూ పరిపాలనకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**భూ వివాదాల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**2027 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అర్హులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ లక్ష్యం**

**భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**బనగానపల్లె/నంద్యాల, జూలై 09(నంది పత్రిక):-** భూ రికార్డులను అత్యంత పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిస్తూ రైతులకు భద్రమైన భూ హక్కులను కల్పిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా గురువారం బనగానపల్లెలో నిర్వహించిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి రైతులు తులసమ్మ, రామాంజనేయులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ శాఖ మంత్రి సి.అనగాని సత్యప్రసాద్, జిల్లా మంత్రులు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ భూ యజమానుల హక్కులను పరిరక్షించడం, భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడం, పారదర్శకమైన భూ పరిపాలనను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో సెక్యూరిటీ ప్రెస్‌లో ముద్రిస్తున్నామని, వాటిలో క్యూఆర్ కోడ్, బ్లాక్‌చైన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా రికార్డుల భద్రతను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తూ రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి, వారి ఆమోదంతో రికార్డులను ఖరారు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వేలాది గ్రామాల్లో సర్వే పూర్తి చేసి లక్షలాది పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన ప్రతి భూ యజమానికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వారసత్వ ఆస్తుల బదిలీ ప్రక్రియను సులభతరం చేయడానికి ఆటో మ్యుటేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని, దీనివల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వేగంగా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు భారీ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో హార్టికల్చర్ రంగాన్ని విస్తరించడం, కోల్డ్ స్టోరేజ్‌లు, విలువ ఆధారిత పరిశ్రమలు, ఎగుమతి మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు చేపడుతున్నామని వివరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జలధార-జలహారతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మలిచే చర్యలు, ఫీడర్ ఛానళ్ల అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని చెప్పారు. నంద్యాల జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, మంత్రిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు వాట్సాప్ ఆధారిత 'మనమిత్ర' సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, వివిధ ప్రభుత్వ ధ్రువపత్రాలు, సేవలను డిజిటల్ విధానంలో ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. రాయలసీమలో పారిశ్రామికీకరణ, హార్టికల్చర్, గ్రీన్ ఎనర్జీ రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు.



## అంత్యక్రియలకు కంచి పరమేశ్వర రెడ్డి సాయం



**మర్రిపాడు జూలై 9నంది పత్రిక :** నందవరం గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన సయ్యద్ బీబీ (86),యర్రమల్ల చెంచమ్మ (51) కుటుంబాలను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంత్యక్రియలు మరియు కర్మకాండల నిర్వహణ నిమిత్తం ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 నగదు సహాయాన్ని అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ,నందవరం తన తాత గారు పుట్టిన తన స్వంత గ్రామం అనీ,ఈ గ్రామంపై తనకు ఎనలేని ప్రేమ,అభిమానం ఉన్నాయని,కులమతాలకు అతీతంగా,హిందూముస్లింల ఐక్యతతో దేశానికే ఆదర్శంగా నిలిచే నందవరం గ్రామానికి సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని,ఈ గ్రామంలో ఎవరు అకాల మరణం పొందినా తన వంతుగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందచేస్తానని పేర్కొన్నారు.ఈ కష్టకాలంలో శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి అందించిన ఆర్థిక సహాయం,మానవతా దృక్పథం తమకు ఎంతో ధైర్యాన్నిచ్చాయని బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తెలిపారు.నందవరం గ్రామంపై వారు చూపుతున్న ప్రేమ,అభిమానానికి జీవితాంతం కృతజ్ఞులమై ఉంటామని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు.

## ఖరీఫ్ సాగులో శాస్త్రీయ విధానాలపై రైతులకు అవగాహన.



**నందికొట్కూరు, జూలై 9:** నందికొట్కూరు మండల పరిధిలో ని కొల్లబాపురం గ్రామంలో గురువారం ఆత్మా (ఏ. టీ. యం. ఏ )ఆధ్వర్యంలో ఎస్టీ రైతులకు పూర్వాభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు అనుసరించాల్సిన సాగు విధానాలు, పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువుల సమతుల్య వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. గిరీష్ రైతులకు వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. పదవీ విరమణ పొందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహారావు ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టెక్నికల్ వ్యవసాయ అధికారి పనీశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. షేక్షావలి పంటల నిర్వహణ, ఎరువుల వినియోగంపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొని నిపుణుల సూచనలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

## ఉపాధ్యాయుల ఉద్యోగుల డి ఎ బకాయిలు చెల్లించాలి.

**పి ఆర్ సి, ఐ ఆర్ వెంటనే ప్రకటించాలి ఫ్యాప్టో ఆదోని.**




**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఈరోజు ఆదోని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆదోని ఇంచార్జి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఉద్యోగ ఉపాధ్యాయులకు పి ఆర్ సి, ఐ ఆర్, డి ఎ బకాయిలు లను వెంటనే చెల్లించాలని కర్నూలు ఫ్యాప్టో సెక్రటరీ జనరల్, పి టి ఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు కళ్ల బొల్లి మాటలు చెప్పి ఇపుడు అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికి ఇంతవరకు ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల ఉసెత్తడం లేదని దానికి నిరసనగా ఈ నెల 14 న ఎఫ్ ఏ పి టి ఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రభుత్వంనకు తగిన బుద్ధిచెప్పాలని పిలుపు నిచ్చారు ఎందుకంటే ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన వాటినే ఈరోజు ఉపాధ్యాయులు, ఉద్యోగుల కోరుకుంటున్నామని లేని వాటిని కాదని వారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని పిఆర్సి కమిషన్ ను నియమించి, ఐ ఆర్ ప్రకటించాలని తెలిపారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయినందువల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులుకు ఆర్థికంగా చాలా నష్టం జరిగిందని వారు వాపోయారు ఈ 14వ తేదిన జరుగు ఎఫ్ ఏ పి పి ఓ ఉద్యమానికి ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయిని కర్నూలు జిల్లా కేంద్రానికి తరలి రావాలని ఎఫ్ ఏ పి డి ఓ కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో ఎఫ్ ఏ పి టి ఓ సభ్యసంఘాల నాయకులు మహాదేవప్ప, నరసయ్య, నాయక్, రాఘవేంద్ర, నాగేష్, వీరచంద్ర యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సరైన దృవపత్రాలు కలిగి ఉండాలి.

**- ఎస్ఐ జయశేఖర్**



**కొత్తపల్లి - నంది పత్రిక:** వాహదారులు సరైన దృవపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. గురువారం సాయంత్రం కొత్తపల్లి, బావాపురం గ్రామాల మధ్య వాహనాల తనికీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా వాహదారులకు రూ.4400 జరిమాన, సరైన దృవపత్రాలు లేని వాహదారులు 10 మందిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్వీచక్ర వాహదారుడు లైసెన్స్ తో అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్లేకుండా బైకు నడపకూడదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

## ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభినయాన్ విజయవంతం... డాక్టర్ గంగాధర్



**జూపాడుబంగ్లా: జూలై: 9: (నంది పత్రిక)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ప్రసూతి పూర్వ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభినయాన్ (పీఎం ఎస్ఎంఎస్) కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్, డాక్టర్ సాభ గర్భిణీలకు రక్తపోటు, రక్తహీనత, బరువు,రక్తంలో చక్కెర స్థాయిలు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, తల్లి శిశు ఆరోగ్యం పై అవసరమైన సూచనలు అందించారు. అధిక ప్రమాద గర్భిణీలను గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణకు నమోదు చేశారు. గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమతులత ఆహారం, మరియు పోలీక్ యాసిడ్ మాత్రమే వినియోగం, టీకాల ప్రాముఖ్యత, ప్రసవానంతర సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణీలు సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని వైద్యాధికారులు కోరారు. ఈ కార్యక్రమం ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమపై రైతులు మొగ్గు చూపాలి.... ఏ.డి.ఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.



**రుద్రవరం ప్రతినిధి జులై 09 (నంది పత్రిక):** ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పాడి పరిశ్రమపై మొగ్గు చూపాలని రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ అన్నారు. గురువారం రుద్రవరం లోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ పాడి పెంపకంలో పచ్చి గడ్డి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. రుద్రవరంలోపాడి రైతులు సాగుచేసిన సామూహిక బహువార్షిక పశు గ్రాసాలను సందర్శించారు ఈ సంవత్సరం ఎల్లీనో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని ఈ వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు రైతులు పాడి పరిశ్రమను ఆశ్రయించాలని సూచించారు ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఉపయోగపడే విధంగా 75% సబ్సిడీతో గడ్డిజున్న రకం మరియు మొక్కజొన్న రకం విత్తనములు ప్రభుత్వం అందిస్తుందని వివరించారు అంతేకాకుండా హరిత గోపాలం అనే పథకం కింద ఆసక్తి గల రైతులు పశుగ్రాసం నాటుకునేందుకు వీలుగా జి రామ్ జి పథకం సహకారంతో అందుకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# శుక్రవారం డోన్ ఎంఎల్ఎ కోట్ల బేతంచెర్లకు రాక.

**బేతంచెర్ల జులై, 10 ( నందిపత్రిక ).** గౌరవనీయులు కేంద్ర మాజీ మంత్రివర్యులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం ( 10-07-2026.నే డే ) బేతంచెర్ల మండలానికి విచ్చేయుచున్నారు. బేతంచెర్ల మండలంలో గౌరవనీయులు ఎమ్మెల్యే పర్యటన షెడ్యూలు ఇలా ఉంటుంది శుక్రవారం ఉదయం 10 గంటలకు బుక్కాపురం గ్రామము చేరుకొని బుక్కాపురం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యురాలు, చల్లా వీరమ్మ, ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది, చల్లా వీరమ్మ టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. కనుక టిడిపి సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించడం వలన, వీరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున " 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కలదు, గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా వీరమ్మ కుటుంబ సభ్యులకు 5 లక్షల చెక్కును అందజేయడం జరుగుతుంది. ఉదయం 11: 00 గంటలకు బేతంచెర్ల పట్టణము తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో,ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ ( గ్రీవెన్స్) నిర్వహించ నున్నారు. అనంతరం, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో, గౌరవ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి చర్చించ నున్నారు.కావున క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిలు తప్పక హాజరు కాగలరని తెలుగుదేశం పార్టీ కార్యాలయం బేతంచెర్ల వారు ప్రకటన ద్వారా తెలియజేశారు.



# చెట్టును ఢీకొన్న కారు ఇద్దరికీ గాయాలు.





**రుద్రవరం ప్రతినిధి జులై 09 (నంది పత్రిక):** మండలంలోని ముత్తలూరు నల్లవాగు పల్లి గ్రామాల మధ్యలో ఉన్న ప్రధాన రహదారిలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు గురువారం నరసాపురం గ్రామానికి చెందిన కిరణ్, ఆయన మిత్రుడు ప్రసాద్ రెడ్డి కారులో ఆళ్లగడ్డ వైపు నుంచి నరసాపురం వైపు వస్తుండగా నల్లవాగుపల్లి ముత్తలూరు గ్రామాల మార్గమధ్యలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడ్డారన్నారు. గాయపడిన వీరిని చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## మీ సహకారమే ఓటరు జాబితా తయారీకి బలమైన పునాది.....సర్ కు సహకరించండి...

### ఎస్సై . జె.బలరాంరెడ్డి

**మర్రిపాడు జులై 9నంది పత్రిక :** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీ భాగస్వామ్యం అత్యంత విలువైనది కాబట్టిఅర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎంఆఈ) కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి, తమ వివరాలను సకాలంలో సమర్పించి విజయవంతం చేయాలని మర్రిపాడు మండల ప్రజలకు తెలియజేస్తూ స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ బలరాంరెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, మీకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తిరిగి సమర్పించాల్సిన గడువు అత్యంత సమీపంలో ఉంది కాబట్టి ఇప్పటివరకు ఫారమ్‌ను నింపి సమర్పించని మండల పరిధిలోని గ్రామాల ప్రతి



అర్హులైన ఓటరు, నిర్ణీత గడువులోగా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) మీ ఇంటిని సందర్శించిన సందర్భముగా మీకు అందచేసిన జుఖీ ఫారమ్‌ను పూర్తిగా నింపి, అవసరమైన పత్రాలతో కలిపి (ఒక కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో) అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. సమర్పించిన వివరాల ఆధారంగానే ఓటరు జాబితా సక్రమంగా నవీకరించబడుతుంది. గడువు ముగిసిన తరువాత ఫారమ్‌లు సమర్పించకపోతే, మీ ఓటరు వివరాల పరిశీలన మరియు తదుపరి ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా మీ ఫారమ్‌ను సమర్పించాలని తెలియజేసారు.కాబట్టి ప్రతి కుటుంబం ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి, తమ వివరాలను సకాలంలో సమర్పించి విజయవంతం చేయాలని మీ సందేహాలకు సంబంధిత బిఎల్ఓ , సహాయ ఎన్నికల నమోదు అధికారి& తహశీల్దార్ లేదా స్థానిక అధికారులను సంప్రదించవచ్చని మీ సహకారమే పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి బలమైన పునాదని ఈ సందర్బంగా మర్రిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ బలరాంరెడ్డి తెలియజేసారు..

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణను పరిశీలించిన టిడిపి నాయకులు కే.నాగ సురేష్.



**నందికొట్కూరు జులై 9(నంది పత్రిక )** ఏబీయం పాలెం నందు 80,81, 82 బూత్ లలో ఎస్ ఐ ఆర్ పనులను గురువారం ఏబీయం పాలెం టిడిపి నాయకులు కాటేపోగు నాగ సురేష్ సచివాలయని సందర్శించి బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ ఫారాలను త్వరగా డిస్పాచ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన వారికి సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ విధానంలో తమ బూత్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## గూడూరు మండల ఎం .ఈ .ఓ సునీలమ్మ మరియు డీసీపీఓ శారద లను మైనారిటీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి .



**కర్నూల్ సిటీ నంది పత్రిక**గూడూరు ఎం.ఈ.ఓ సునీలమ్మను కర్నూలు డి.సి.పి.ఓ శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదుట మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నాలో మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు రవికుమార్,రంగముని నాయుడు,బిసి జనసభ నాయకులు శేషఫణి, మైనార్టీ నాయకులు ఎక్బాల్ భాష, పద్మశాలి సంఘం నాయకులు మాకం నాగరాజు, బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు సతీష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ గూడూరు మండలం బూడిదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టాల్సింది పోయి వాటిని సమర్థిస్తూ, ఉపాధ్యాయులు చేసిన తప్పులు కరెక్ట్ అని తప్పుడు సమాచారం ఇచ్చిన గూడూరు మండల విద్యాశాఖ అధికారి సునీలమ్మ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై 27.4.2026 వ తేదీన పి జి ఆర్ యస్ లో ఫిర్యాదు చేసిన నేటివరకు ఎలాంటి చర్యలు లేవు. అంటే విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నఉపాధ్యాయులను ,వారిని సమర్థిస్తున్న ఎం ఈ ఓ సునీలమ్మ చర్యలను కర్నూలు డి ఈ ఓ మరియు జిల్లాకలెక్టరుసమర్థిస్తున్నారా ? అని ప్రశ్నించారు. అలాగే బాల్య వివాహాలను మైనర్ బాలికల వివాహాలను ప్రోత్సహిస్తున్న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వైఖరి వల్ల ఆడపిల్లలు చదువుకు దూరమవుతున్నారని, ఆడపిల్లలను చదవనిద్దాం ఆడపిల్లలను ఎదగనిద్దాం అన్నది ఆచరణలో అమలు కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజుల క్రితం ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండాలో మైనర్ బాలిక వివాహాన్ని సమర్థిస్తూ స్టేట్మెంట్ ఇచ్చిన డీసీపీఓ శారద వైఖరిపై కూడా జిల్లా కలెక్టరు ఎలాంటి చర్యలు చేపట్టకుండా మౌనంగా వుండటంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. బూడిదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గూడూరూ ఎం ఈ ఓ సునీలమ్మ , మరియు డీసీపీ ఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలో జరిగిన ఈ రెండు సంఘటనలను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ , నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికె భాను, ఆదోని డివిజన్ అధ్యక్షురాలు ఎలీశమ్మ ,ఉపాధ్యక్షులు హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి, పాలెం రాధ,పత్తికొండ నియోజకవర్గ కన్వీనర్ కృష్ణవేణి,కమ్మర లక్ష్మీ , సింధూ,మరియమ్మ , తాటికొండ సుంకమ్మ , షేకూన్ బి, రంగమ్మ , ఖాసీంబీ, అమీనా, ఖాజాబీ, వెంకటలక్ష్మి , కొత్తపల్లె సుజాత,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో ఈనెల 12 న ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది జూలై 09 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో ఈనెల 12 తేదీన ఆదివారం నందీశ్వరునికి వైభవంగా నందీశ్వరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిజ జ్యేష్ఠ బహుళ త్రయోదశి సందర్భంగా గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి ప్రదోషకాలంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేష ద్రవ్యాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అభిషేకంలో పాల్గొనే భక్తులు సేవా రుసుము టికెట్ తీసుకొని సాయంత్రం 4 గంటలకు ఆలయంలో ఉండాలన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు ఎన్టీఆర్ స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం బనవాసి సమీపంలో ఎన్.టి.ఆర్ స్మార్ట్ సిటి పేరుతో ప్రజలకు అందుబాటులో ఉండే చౌక ధరతో నిర్మాణం చేపట్టేందుకు కుడా పరిధిలోని ఈ స్థలంలో స్థానిక శాసనసభ్యులు బి.వి.జయనాగేశ్వర రెడ్డి తో సంప్రదించి తేది ఖరారు చేస్తామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డిప్ ద్వారానే ప్లాట్స్ కేటాయించబడతాయి. ఇక్కడ నీటి సౌకర్యం కోసం పైపు లైన్ పనులు వేగవంతంగా చేపట్టడం జరుగుతుంది. 18 ఎకరాల కుడా పరిధిలోని స్థలములో సామాన్య ప్రజలకు సులభతరంగా ఉండే ధరలకే ప్లాట్స్ కేటాయిస్తాము. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేని విధంగా ఉంటాయి. కనుక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విఘప్తి చేస్తున్నాను.



# వెనుకబడిన నియోజకవర్గాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించాలి

**జొన్నగిరిలో పాలిటెక్నిక్ మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి**

**కర్నూలు జిల్లా అభివృద్ధికి వృత్తి విద్యా సంస్థలు, మైనింగ్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**ఉన్నత విద్యా మండలి కార్యదర్శిని కలిసిన డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం వృత్తి విద్యా అవకాశాలను విస్తరించాలని కోరుతూ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



న్యాయవాది క్రాంతి నాయుడు బోయ విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి తిరుపతిరావు కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలోని వెనుకబడిన పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరునియోజకవర్గాల్లో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి విద్యా (ఒకేషనల్ ఎడ్యుకేషన్ ) కోర్సులను తక్షణమే డిగ్రీ కాలేజీలలో ప్రారంభించాలని కోరారు.

అదేవిధంగా, దేశంలోనే ప్రముఖ బంగారు గనుల ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న జొన్నగిరి మైనింగ్ ప్రాంతంలో ప్రత్యేక పాలిటెక్నిక్ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల స్థానిక యువతకు మైనింగ్ రంగంలో నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

కర్నూలు జిల్లా పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి ఈ ప్రతిపాదనలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ, ప్రభుత్వం

ఈ వినతిపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని క్రాంతి నాయుడు కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు డైట్ ఛార్జి లను పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు

### ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బనగానపల్లె లో మీ భూమి – మీ హక్కు కార్యక్రమం లో భాగంగా విచ్చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని స్వాగతం పలికి ఈనెల 26, 27 తేదీలలో ఢిల్లీలో నిర్వహించే బీసీల సమస్యలపై మరియు సెమినార్ కార్యక్రమం గురించి ఆహ్వాన కరపత్రికను అందజేసి మన రాష్ట్ర ఎంపీలు విచ్చేసి బీసీలకు మద్దతు తెలిపేలా తమరు వారికీతెలియజేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. ఏపీలో గల హాస్టల్లో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచినందుకు, గురుకుల పాఠశాలలను మంజూరుచేసి బీసీలకు అండగా నిలిచిన విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు కి, బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సరితమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీసీఎంస్ లో ఉన్న పరిస్థితులను మరియు ప్రస్తుత సార్ , రాజకీయ పరిస్థితులను వివరించడం జరిగింది.

## పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్, జులై 9, నంది పత్రిక** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ఉదయం బలుసుమూడి బీసీ కాలనీలోని రామలక్ష్మమ్మ నగర్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ, కాలనీలో పారిశుధ్య పరిస్థితులు, చెత్త సేకరణ తదితర అంశాలపై ప్రజల నుండి స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బి ఎల్ వో లు ప్రతి ఇంటికి ఎన్యుమేషన్ ఫారాలు ఇస్తున్నారా లేదా నివాసితులను అడిగి తెలుసుకున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ కమిషనర్ను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు రోడ్లపై ఎక్కడ బడితే అక్కడ చెత్త వెయ్యకూడదని నిర్దేశించిన ప్రదేశాలలో ఏర్పాటుచేసిన డస్ట్ బిన్నులలో చెత్త వెయ్యాలన్నారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేసే వారిని గుర్తించి అపరాధ రుసుము విధించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. రోడ్లు పక్కన వ్యర్థ పదార్థాలు పేరుకు పోతున్నాయని వాటిని వెంటనే తొలగించేందుకు చర్య తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. డ్రైనలలో పూడికలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, శానిటరీ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు..



### ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 9, నంది పత్రిక** ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. భీమవరం పట్టణం పీపీ రోడ్డులోగల ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) గోడౌన్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, అమర్చిన సీల్స్‌ను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా అనే అంశాన్ని అధికారులతో సమీక్షించారు. గోడౌన్ పరిసర ప్రాంతాలలో అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగించాలని, విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని పోలీసు గార్డులకు సూచించారు. ఈ సందర్భంగా గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మన భూమా -మన ధీమా





### ప్రజలకు అందుబాటులో వుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని పి చింతకుంట్లలో మన భూమా – మన ధీమా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చింతకుంట్లలో పర్యటించి, గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై గ్రామస్తులు తెలిపిన సమస్యలను ఓపికగా విన్నారు. వాటి పరిష్కారం కోసం వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ సిఐ నాగరాజారావు మున్సిపల్ అధికారులు బాలస్వామి, సద్దాం, టిడిపి నాయకులు భూమా అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కోడుమూరు పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు టౌన్ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే హంద్రీ-నీవా పరిస్థితిని పరిశీలించి జలమండలి అధికారులతో మాట్లాడి, గాజులదిన్నె జీడీపీ నుంచి కోడుమూరుకు త్రాగునీటిని విడుదల చేయాలని ఆదేశించారు. దీనికి అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కోడుమూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ,

వర్షాభావ పరిస్థితుల కారణంగా హంద్రీ-నీవా ద్వారా నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా గాజులదిన్నె నుంచి నీటిని విడుదల చేయిస్తున్నట్లు తెలిపారు.అలాగే కోడుమూరు పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం కోసం కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లామని తెలిపారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రూ.38 కోట్ల నిధులను మంజూరు చేశారని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి కోడుమూరు పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ,

ఇరిగేషన్ అధికారులు, కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ రామ కృష్ణారెడ్డి, నాయకుకులు రవీంద్ర గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు,బడే సాబ్ గౌడ్ ,బలరాముడు పాల్గొన్నారు.

# పిల్లల మధ్య సరైన వ్యవధి..

## తల్లిశిశు ఆరోగ్యానికి భద్రతా కవచం...!





### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 9: నంది పత్రిక** తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు పిల్లల జననాల మధ్య సరైన వ్యవధి అత్యంత అవసరమని, కుటుంబ సంక్షేమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం2026 సందర్భంగా ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న వారోత్సవాల కార్యాచరణ ప్రణాళికపై.. గురువారం రాత్రి కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... "ఆరోగ్యకరమైన గర్భధారణల మధ్య సరైన వ్యవధి.. తల్లి, శిశు శ్రేయస్సుకు పునాది" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని అధికారులకు సూచించారు. నవదంపతులు, గర్భిణులు, బాలింతలు, యువతకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కుటుంబ నియంత్రణ సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పురుషుల భాగస్వామ్యాన్ని కూడా పెంపొందించాలని సూచించారు.

జూలై 11న జిల్లా స్థాయి ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంతో వారోత్సవాలు ప్రారంభమై, 18వ తేదీ వరకు అవగాహన ర్యాలీలు, గ్రామసభలు, సమావేశాలు, ఆరోగ్య శిబిరాలు,

ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కోసం ప్రతి శాఖ సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

సమావేశంలో అదనపు డిఎంహెచ్ఓ డా.రవిబాబు, ఐసీడీఎస్ పీడి రమాదేవి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వైద్యారోగ్యశాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడకుండా
# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి






### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, యాక్సిస్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం "సైబర్ సెక్యూరిటీ వాక్‌థాన్" నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రారంభమై అడ్డ వంతెన మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ ద్వారా డిజిటల్ లావాదేవీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అదే సమయంలో సైబర్ నేరగాళ్లు కూడా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాల ద్వారా అనేక మంది తమ కష్టార్జిత ధనాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్నెట్‌లో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. ముఖ్యంగా యువత సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే నకిలీ ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, ఫిషింగ్ సందేశాలు, సోషల్ మీడియా మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చినా, డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు చేసినా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను గుర్తుంచుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ పెట్టుబడులు, లోన్ యాప్‌లు, అధిక లాభాల పేరుతో వచ్చే ఆర్థిక ఆఫర్లు, తెలియని లింకులు, నకిలీ యాప్‌ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందితేనే ఇటువంటి నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్ మోసాలు, ఫేక్ అకౌంట్లు, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహనే అత్యుత్తమ రక్షణ అని పేర్కొన్నారు. ఈ సైబర్ సెక్యూరిటీ వాక్‌థాన్‌లో డీఎస్పీ రఘువీర్ విష్ణు, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాఅధికారులు జి ఎస్ టి వసూ లను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ జులై 9 నంది పత్రిక** భీమవరం,జిల్లాలో జి.ఎస్.టి వసూలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారు లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వశిష్ట మీటింగ్ హాల్ లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి జీఎస్టీ వసూలు పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో పరిశ్రమల వద్ద పెండింగ్ ఉన్న జి.ఎస్.టి ని వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయితీ రాజ్ ,ఆర్.&బి, ఇరిగేషన్ శాఖలు ప్రతినెల జి.ఎస్.టి రిటర్న్ దాఖలు చేయాలని అధికారు లను ఆదేశించారు. జిల్లాలో జి.ఎస్.టి చెల్లింపులు చేయని సంస్థలపై కేసులు నమోదు చేయాలని ఆమె అధికారులను ఆశించారు. ఈ సమావేశంలో ఏలూరు జీ.ఎస్.టి డిప్యూటీ కమిషనర్ శైలజ శ్రీ, అసిస్టెంట్ కమిషనర్ సాంబశివరావు,కె. వి. శ్రీనివాసరావు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ తాతజీ, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. పిచ్చయ్య, ఇంజనీరు నారాయణ రావు, పంచాయతీ రాజ్ ఎస్.సీ భాస్కర్, ఇరిగేషన్ శాఖ డి.ఇ రమేష్తదితరులు పాల్గొన్నారు. (జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం నుండి జారీ చేయడమైనది.)

# జిల్లాలో జనాభా సంఖ్యను పెట్టడానికి సూచనలు సలహాలు ప్రజలకు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీప్ జూలై 9 నంది పత్రిక** పిల్లలే సంపదగా ఇద్దరూ లేక ముగ్గురు పిల్లలు ఉండే విధంగా కుటుంబాలను ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారుల కు చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భం గా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా సంఖ్యను పెంచడానికి అవసరమైన సూచన లు సలహాలు ప్రజలకు ఇవ్వాలని ఆమె చెప్పారు. ప్రస్తుతం భారతదేశ జనాభా 147 కోట్లుగా ఉందని చెప్పారు. 2051 నాటికి 165 కోట్లు జనాభా దాటే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచిస్తుం దన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 11వ తేదీన జిల్లా స్థాయిలో ప్రపంచ జనాభా దినోత్సవం గురించి ర్యాలీలు నిర్వహించాలని ఆమె చెప్పారు. 12వ తేదీ గ్రామ వార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వ హించాలని ఆమె చెప్పారు. 13వ తేదీ ప్రత్యేకంగా తల్లిదండ్రు లకు పిల్లల విషయంపై కౌన్సిలింగ్ లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. 14వ తేదీ అంగన్ వాడి కేంద్రాలలో, కమ్యూనిటీ సెంటర్లలో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాల ని ఆమె అధికారులకు చెప్పారు. 15వ తేదీ స్వయం సహాయక సభ్యులకు, ఎన్జీఓ సంస్థల ద్వారా ప్రచారం నిర్వహించా లని ఆయన చెప్పారు. ఈనెల 16వ తేదీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ,ఏరియా హాస్పిటల్ లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.17వ ఆరోగ్యకరమైన సంతోషకరమైన కుటుంబం నిర్మించ డానికి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించా లని ఆమె చెప్పారు. 18వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం పై ముగింపు సభ నిర్వహించాలని ఆమె చెప్పారు. ఈ సమావే శంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ సుధా, డిప్యూహెచ్ఓ రాజా అకుల్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి జిల్లా పంచాయతీ అధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు. .

## గురవాయిగూడెం ఆలయంలో రూ.1.20 కోట్లతో శ్రీరామ సదన్ ప్రారంభం

### భక్తుల సౌకర్యార్థం శ్రీరామ సదన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

### మద్ది ఆంజనేయస్వామి ఆలయానికి కొత్త వసతి గృహం



**జంగారెడ్డిగూడెం బ్యూరో చీప్ జూలై 9 నంది పత్రిక** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి పుణ్యక్షేత్రంలో రూ. 1.20 కోట్ల నిధులతో నిర్మించిన "శ్రీరామ సదన్" భవన సముదాయాన్ని చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో 8 గదులతో ఈ శ్రీరామ సదన్ ను నిర్మించారు. దూర ప్రాంతాల నుండి ఆలయానికి వచ్చే భక్తులు ఇకపై ఇక్కడ సౌకర్యవంతంగా బస చేయవచ్చు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి విశేష సహకారం అందించిన దాతలకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సేవాభావాన్ని కొనియాడుతూ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే. ఈ కొత్త భవనం ద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చందన , ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు నూతన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి.



### పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అధికారులు వేగంగా పరిష్కరించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గురువారం జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం మరియు ఇన్వెస్టర్లతో ముఖాముఖి సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా పరిష్కరించాలని తెలిపారు. పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 55 రుణాల పంపిణీ( డిస్బర్స్మెంట్), 36 రుణాల మంజూరు (సాంక్షన్) పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం ), ఉద్యాన శాఖ అధికారులు, బ్యాంకర్లతో ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్యశాఖ, పీడీ-డీఆర్‌డీఏ అధికారులు ఎం ఎఫ్ ఎం ఈ యూనిట్ల స్థాపనకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సింగిల్ విండో విధానంలో అందిన 305 పరిశ్రమల దరఖాస్తుల్లో 290 దరఖాస్తులను ఎస్ ఎల్ ఏ గడువులో పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పి ఎం ఈ జి పి పథకం కింద జిల్లా పరిశ్రమల కేంద్రం( డి ఐ సి ), కె వి ఐ బి కె వి ఐ సి ల ద్వారా 347 యూనిట్లు గ్రౌండింగ్ చేసినట్లు సమావేశంలో తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డి ఆర్ డి ఏ పి డి ఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, చేనేత శాఖ అధికారి కె.అప్పారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.వి అరుణ కుమారి, ఎపీఐఐసీ జోనల్ మేనేజర్ కె. బాబ్జి ఇది శాఖల అధికారులు, ఇన్వెస్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్అన్నారు.యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోందన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల తో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## తిరుమలలో భారీ సర్పం... హడలిపోయిన భక్తులు!

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో గురువారం భారీ పాము కలకలం రేపింది. నారాయణగిరి ఉద్యానవన షెడ్ ప్రాంతంలో సుమారు 9 అడుగుల పొడవున్న జెర్రిపోతు పామును గమనించిన భక్తులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న టీటీడీ అధికారులు వెంటనే స్పందించారు. వన్యప్రాణులను పట్టుకోవడంలో నైపుణ్యం కలిగిన టీటీడీ ఉద్యోగి భాస్కర్ నాయుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన పామును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, అది అనూహ్యంగా ఆయన కాలికి చుట్టుకోవడంతో అక్కడున్న వారు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. అయితే, భాస్కర్ నాయుడు ఏమాత్రం అధైర్యపడకుండా ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, ఆ పాము నుంచి విడిపించుకోవడమే కాకుండా దానిని బంధించారు. అనంతరం ఆ పామును సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుమల క్షేత్రం శేషాచలం అటవీ ప్రాంతం మధ్యలో ఉండటం వల్ల అప్పుడప్పుడు వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తుంటాయని, భక్తుల రక్షణ విషయంలో టీటీడీ యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అధికారులు తెలిపారు.



# కడియం శ్రీహరిది కపట బుద్ధి..

**పీసీసీ చీఫ్‌కు సురేఖ ఫిర్యాదు**
**కడియంపై చర్యలు కోరిన మంత్రి**
**తనకు తెలియకుండా తన దేవాదాయ శాఖలో సమీక్ష నిర్వహించారని ఫిర్యాదు**
**సీఎం, మీనాక్షి నటరాజన్ దృష్టికీ తీసుకెళ్లినట్లు వెల్లడి**
**ఎదుటివాళ్ల ఎదుగుదలను కడియం ఓర్వలేరని విమర్శ**

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ వ్యవహారంపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసిన సురేఖ తన అభ్యంతరాలను వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కడియంపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.టీవీ9తో మాట్లాడుతూ.. తాను బాధ్యతలు చూస్తున్న దేవాదాయ శాఖలోకి తనకు సమాచారం ఇవ్వకుండా కడియం వచ్చి కమిషనర్‌తో సమీక్ష నిర్వహించారని సురేఖ ఆరోపించారు. ఏ పౌరుడైనా శాఖ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇవ్వొచ్చని, కానీ సమీక్షలు నిర్వహించడం మాత్రం తన శాఖను హైజాక్ చేసినట్టేనని వ్యాఖ్యానించారు. మంత్రి, ఎమ్మెల్యే బాధ్యతల మధ్య తేడా తెలుసుకోవాలని కడియానికి సూచించారు.ఈ సందర్భంగా కడియంపై సురేఖ వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. తాను సీనియర్‌నని, ఎన్నోసార్లు మంత్రిగా పనిచేశానని చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి తర్వాత కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తి ఇప్పుడు నీతి గురించి మాట్లాడటం సరికాదని విమర్శించారు. తాను కేవలం వినతిపత్రం మాత్రమే ఇచ్చానని, అపార్థం జరిగిందని కడియం చెప్పిన వివరణను కూడా సురేఖ ఖండించారు. సమీక్ష నిర్వహించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు కడియమే ప్రెస్‌నోట్ విడుదల చేశారని చెప్పారు.

ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు కూడా వివరించినట్లు వెల్లడించారు. కడియం కపట బుద్ధితో వ్యవహరిస్తున్నారని సురేఖ ఆరోపించారు. ఎదుటివారి ఎదుగుదలను ఆయన సహించరని విమర్శించారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు సాధారణ ఎమ్మెల్యేగా ఉండటం జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరిన తర్వాతే గ్రూపు రాజకీయాలు పెరిగాయని ఆరోపించారు. మరోవైపు కడియం–సురేఖ వివాదాన్ని పరిష్కరిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. దీనిపై త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# ప్రభుత్వ ఉద్యోగం కోసం దారుణం.. తల్లి హత్యకు రూ. 7 లక్షల సుపారీ ఇచ్చిన కూతురు!

**ఆస్తి, ప్రభుత్వ ఉద్యోగం కోసం కన్నతల్లిని హత్య చేయించిన కూతురు**
**జైపూర్‌లో రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పక్కా ప్రణాళిక**
**రూ. 7 లక్షలు ఇచ్చి కిరాయి హంతకులతో చంపించిన వైనం**
**కూతురు సహా ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**
**సీసీటీవీ కెమెరాల ద్వారా బట్టబయలైన హత్య కుట్ర**

ఆస్తి, ప్రభుత్వ ఉద్యోగం కోసం కన్నతల్లినే ఓ కూతురు కిరాయి హంతకులతో కలిసి అత్యంత దారుణంగా హత్య చేయించడం రాజస్థాన్‌లోని జైపూర్‌లో సంచలనం రేపింది. ఈ హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పక్కా ప్రణాళిక రచించింది. అయితే, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయటపడింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు మృతురాలి కుమార్తె ఆయుషి శర్మ (23) సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్‌లోని ఓ కోర్టులో లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ)గా పనిచేస్తున్న నీరజ్ శర్మ (45) జులై 3న దారుణ హత్యకు గురయ్యారు. ప్రతాప్ నగర్ ప్రాంతంలో తన కొడుకుని కోచింగ్ సెంటర్‌లో దించి స్కూటర్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా, సుమారు 130 కిలోమీటర్ల వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె దాదాపు 100 అడుగుల దూరం ఎగిరిపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే నిందితులు వాహనంతో పరారయ్యారు. మొదట దీనిని రోడ్డు ప్రమాదంగా భావించినప్పటికీ, పోలీసులు ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా ఇది ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్య అని నిర్ధారణకు వచ్చారు. దీంతో హత్య కోణంలో దర్యాప్తు ప్రారంభించి కుట్రను ఛేదించారు. డీసీపీ రంజితా శర్మ తెలిపిన వివరాల ప్రకారం.. నీరజ్ శర్మ భర్త ఏడాది క్రితం మరణించారు. ఆయన మరణంతో వచ్చిన కారుణ్య నియామకం కింద నీరజ్ ఎల్‌డీసీగా ఉద్యోగంలో చేరారు. అయితే, తండ్రి మరణం తర్వాత ఆ ప్రభుత్వ ఉద్యోగం తనకు దక్కుతుందని కుమార్తె ఆయుషి ఆశించింది. కానీ, తల్లి ఆ ఉద్యోగాన్ని తీసుకోవడంతో ఆమెపై ఆగ్రహం పెంచుకుంది. దీనికి తోడు గత రెండు, మూడేళ్లుగా తల్లీకూతుళ్ల మధ్య ఆస్తి వివాదాలు కూడా నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే తల్లిని అడ్డు తొలగించుకోవాలని ఆయుషి నిర్ణయించుకుంది. తన మామ మోహన్ స్వరూప్, కజిన్ బలరాం అలియాస్ రవితో కలిసి కుట్ర పన్నింది. భరత్‌పూర్‌కు చెందిన హేమంత్ శర్మ అనే వ్యక్తికి రూ. 7 లక్షలకు సుపారీ ఇచ్చి హత్యకు ఒప్పందం కుదుర్చుకుంది.

హత్యకు ముందు నిందితులు దాదాపు నెల రోజుల పాటు నీరజ్ కదలికలపై నిఘా పెట్టారు. మొదట అద్దెకు తీసుకున్న థార్ వాహనంతో హత్యకు ప్రయత్నించి విఫలమయ్యారు. జులై 3న పక్కా ప్రణాళికతో ఆమెను వెంబడించారు. మోహిత్ శర్మ అనే వ్యక్తి ఆమె లొకేషన్‌ను హంతకులకు చేరవేయగా, ఆకాశ్ శర్మ స్కార్పియోను నడుపుతూ నీరజ్‌ను ఢీకొట్టాడు. అనంతరం వాహనాన్ని వదిలేసి మరో బైక్‌పై పరారయ్యారు. మృతురాలి సోదరుడు రాకేశ్ కుమార్ శర్మ ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు వేగవంతమైంది. ఆస్తి కోసం తన సోదరిని కుమార్తె ఆయుషి, అత్తింటివారు వేధిస్తున్నారని, పలుమార్లు ప్రాణహాని ఉందని ఆమె చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో ఆయుషి నేరాన్ని అంగీకరించింది. ఉద్యోగం, ఆస్తి కోసమే ఈ హత్య చేయించినట్లు ఒప్పుకుంది. పోలీసులు ఆయుషి శర్మ, మోహన్ స్వరూప్, మోహిత్ శర్మ, ఆకాశ్ శర్మ, అరవింద్ శర్మ, హేమంత్ శర్మ, రోహిత్ జాదవ్‌లను అరెస్ట్ చేశారు. ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన బలరాం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మరో బోటు ప్రమాదం.. సముద్రంలో మంటలు అంటుకుని ఇద్దరు మత్స్యకారులకు తీవ్ర గాయాలు

**కాకినాడ జిల్లా తొండంగి వద్ద సముద్రంలో ప్రమాదం**
**భోజనం వండేందుకు స్టవ్ ఆన్ చేయగా అంటుకున్న మంటలు**
**అందరినీ రక్షించిన మరో బోటులోని మత్స్యకారులు**

ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా జరుగుతున్న మత్స్యకారుల బోటు ప్రమాదాలు తీరప్రాంత ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా కాకినాడ జిల్లా తొండంగి వద్ద సముద్ర తీరంలో ఓ పడవ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎల్లయ్యపేట గ్రామానికి చెందిన ఎరుపల్లి కోటేశ్, ఎరుపల్లి ప్రసాద్ అనే ఇద్దరు మత్స్యకారులు తీవ్రంగా గాయపడ్డారు. వీరు మరికొంతమందితో కలిసి సముద్రంలో సుమారు 15 కిలోమీటర్ల దూరం వరకు చేపల వేటకు వెళ్లారు. అక్కడ భోజనం వండుకునేందుకు బోటులో గ్యాస్ స్టవ్ ఆన్ చేయగా, ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా మంటలు చెలరేగి పడవ మొత్తానికి వ్యాపించాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు మత్స్యకారులంతా సముద్రంలోకి దూకేశారు. సమీపంలోనే వేరే బోటులో ఉన్న తోటి మత్స్యకారులు దీనిని గమనించి, హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అందరినీ రక్షించారు. తీవ్రంగా గాయపడిన కోటేశ్, ప్రసాద్‌లను వెంటనే తునిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఒక బోటు ప్రమాదాల్లో ఆరుగురు మత్స్యకారులు గల్లంతు కాగా.. మరో బోటు ప్రమాదంలో 10 మందిని సురక్షితంగా కాపాడిన సంగతి తెలిసిందే.

## మరోమారు కలవర పెడుతున్న కోవిడ్

కోవిడ్ మరోమారు కలవర పెడుతోంది. కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి(52) కొవిడ్ కారణంగా చనిపోవడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. అన్ని జిల్లాల్లో ఆరా తీయగా కడప, తిరుపతి జిల్లాల్లో 5 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైనట్టు గుర్తించింది. దీంతో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ) రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు లేఖలు రాశారు. కొవిడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఐసోలేషన్ బెడ్లు, ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సౌకర్యం, వెంటిలేటర్లు, మందులు, ర్యాపిడ్ కిట్లు, అంబులెన్స్ వంటి వైద్య సిబ్బంది వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఇటీవల నమోదైన కేసుల నేపథ్యంలో అవసరమైతే వెంటనే చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించినట్టు సమాచారం.కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి (52) తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ గత నెల 24న వేలూరు సీఎంసీలో చికిత్స నిమిత్తం చేరారు. నిమోనియా వ్యాధిని గుర్తించారు. అనుమానంతో కొవిడ్ పరీక్ష చేయగా 26వ తేది పాజిటివ్ వచ్చింది. చికిత్స పొందుతూ 28న మృతిచెందడంతో వైద్యశాఖ అప్రమత్త మైంది. కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ ఆదేశిచ్చారు. రుయాలో కొవిడ్ ఐసోలేషన్ వార్డు ఏర్పాటుచేశాం. కొవిడ్ టెస్ట్ కిట్లు, సిబ్బంది, అవసరమైన మందులతో సిద్ధంగా ఉన్నాం. రుయాలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదుకాలేదు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో తీవ్రమైన లక్షణాలు లేవని, అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నాం. కరోనాతో గతంలో లాగా భయపడాల్సిన పనిలేదు.

# గందరగోళంలో వ్యవసాయం

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆందోళన మరింత ఎక్కువయ్యింది. తాగు,సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడబోతున్నాయి. ఈయేడు సాగు సాగడమెలా అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. జులై మధ్యలోకి వచ్చినగా గట్టి వర్షాలు లేవు. దీంతో వరిసాగు సాగదని రైతులే చెబుతున్నారు. నారు ఎండిపోతోంది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు గోదావరిలో కొత్తో గొప్పో నీళ్లు వస్తున్నాయి తప్ప, కృష్ణా పివాహక పూర్తిగా ఎండిపోయినట్లే. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరు గుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. రైతుకు ప్రకృతి శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు అకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయని అనుకుంటే ఇప్పుడు ఎల్‌నినో వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగా మారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభ మైన వ్యవసాయరంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టు మిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరువు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తు ఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడం తో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఎల్‌కనినో తట్టుకునేలా రైతులకు అత్యవసర సాయానికి ప్రభుత్వాలు రంగంలోకి దిగాలి. ఇకపోతే వ్యవసాయంలో పెట్టు బడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. పంటించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. ధాన్యం కొంటారన్న గ్యారెంటీ లేదు. దీనికితోడు నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్త నాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతిన డంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరు వుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరి స్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీల ఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్ల లో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్న కారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమాజంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది

రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రుణాల విధానం సక్రమంగా లేకపోవడంతో బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. వంట నష్టాలు, ఆదాయం లేక పోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవు తున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను రోడ్డు పాల్జేస్తున్నారు.

## జూలై 10న వీరవాసరంలో భీమవరం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

**ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మూడవ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ నెల జూలై 10వ తేదీ శుక్రవారం వీరవాసరం మండలం, వీరవాసరం లోని తులసి కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో ప్రజలు ఒక్కచోటే తమ సమస్యలను వివరిస్తూ సంబంధిత శాఖల సేవలను పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. సాధ్యమైన మేరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు లేదా అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉదయం 9.30 గంటలకే వీరవాసరం తులసి కన్వెన్షన్ హాలుకు చేరుకొని తమ శాఖలకు సంబంధించిన కౌంటర్ల వద్ద అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, సహాయ డెస్కులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. భీమవరం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## యూనివర్సిటీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, బ్యూరో చీఫ్ జూలై 9 నంది పత్రిక** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి వివిధ యూనివర్సిటీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం కలెక్టరేట్ లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. భీమవరం జిల్లా ఉండి నియోజకవర్గంలోని పాందువ్వ, యండగండి గ్రామాలలో శాంపిల్ సర్వే నిర్వహించి సంబంధిత వివరాల ను జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకొచ్చారు. వ్యవసాయ,ఆక్వా రంగాలను అభివృద్ధి చేయడానికి అవసర మైన సూచనలు సలహాలనువారు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఓ శివ పార్వతి వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి: కవిత

బీఆర్ఎస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 1,400 కోట్ల నిధులు స్వచ్ఛమైనవి కావని అన్నారు. అవన్నీ క్విడ్ ప్రోకో ద్వారా వచ్చినవేనని ఆరోపించారు. ఆ నిధులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, ఆ డబ్బును తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు పంచాలి అని డిమాండ్ చేశారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా చేపట్టిన 'సింగరేణి బాయి బాట' కార్యక్రమంలో భాగంగా తాను క్షేత్రస్థాయిలో కార్మికులతో మమేకమవుతున్నట్లు కవిత తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, చెల్లించాల్సిన బకాయిల కారణంగా సింగరేణి సంస్థపై పెను భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంస్థ ఎంతటి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందంటే... కనీసం కార్మికులకు అవసరమైన పనిముట్లు (మైనింగ్ పరికరాలు) కూడా కొనలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. "ఇక్కడ అధికారులకు ఓ రూల్... రాత్రింబవళ్లు కష్టపడే కార్మికులకు మరో రూల్‌లా యాజమాన్యం వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ వైఖరి వల్ల తెలంగాణ హక్కుగా ఉన్న బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్‌పరం అవుతున్నాయని కవిత విమర్శించారు. తెలంగాణ రాకముందు సింగరేణిలో 62 వేల మంది రెగ్యులర్ కార్మికులు ఉండగా, నేడు ఆ సంఖ్య 38 వేలకు పడిపోయిందని గుర్తుచేశారు. కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "కార్మికుల వారసత్వ (డిపెండెంట్) ఉద్యోగాల కోసం నెలలో కనీసం రెండు సార్లు మెడికల్ బోర్డ్ నిర్వహించాలి. ఒకవేళ ప్రభుత్వం, యాజమాన్యం డిపెండెంట్ ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వకపోతే.. ఈనెల 20 నుంచి రామగుండం వేదికగా నిరవధిక దీక్ష చేపడతాం" అని స్పష్టం చేశారు.

## బాలికపై అత్యాచారం.. జీవిత ఖైదు విధించిన ఏలూరు పోక్సో కోర్టు

ప్రత్యేక పోక్సో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితుడు వడ్లమూడి బాలకృష్ణ (39)కు జీవిత ఖైదుతో పాటు రూ.35,000 జరిమానా విధిస్తూ బుధవారం ప్రత్యేక న్యాయమూర్తి కనుగుల వాణిశ్రీ తీర్పు వెలువరించారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే.. 2015 అక్టోబర్ 21న ద్వారకా తిరుమల మండలంలోని ఓ గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు, నిందితుడు బాలకృష్ణ తొలుత బాలిక తల్లిదండ్రులపై ఇనుప రాడ్‌తో దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టాడు. తన నేరం బయటపడకుండా, సాక్ష్యాలను నాశనం చేసే ఉద్దేశంతో బాలిక కాళ్లు, చేతులు కట్టేసి, ఇంట్లోని వంట గ్యాస్ లీక్ చేసి నిప్పంటించాడు. అయితే, ఆ బాలిక మంటల నుంచి ప్రాణాలతో బయటపడి, బంధువుల ఇంటికి చేరుకుని జరిగిన ఘోరాన్ని వివరించింది. అప్పట్లో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. దీనిపై పోక్సో, ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు. సుదీర్ఘ విచారణ అనంతరం సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం, నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ శిక్ష ఖరారు చేసింది. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు ద్వారా కోర్టు స్పష్టం చేసింది.

## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధిపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ.47 కోట్లు చెల్లించాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశించింది. 2023లో విచారణ జరిపిన జ్యూరీ, ట్రంప్ లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం క్యారల్ పరువును దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినట్లు తేల్చింది. దీంతో 5 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని అప్పుడే తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి గాను 2 మిలియన్ డాలర్లు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకు గాను 3 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ మే 2023లో కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ట్రంప్ చేసిన అప్పీలును విచారించడానికి గత వారం అమెరికా సుప్రీంకోర్టు నిరాకరించింది. 1996లో న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో తనపై ట్రంప్ లైంగిక దాడి చేశారని క్యారల్ ఆరోపించారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి



పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ గురువారం పలు ప్రాంతాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ పరిధిలోని గాంధీనగర్ తండా, గూపన్ పల్లి గ్రామాలలో, నిజామాబాద్ నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు తీరును నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చుని కలెక్టర్ బీఎల్ఓ లకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని బీఎల్ఓ సూపర్వైజర్లను ఆదేశించారు. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, తహసీల్దార్ వినయ్ సాగర్ తదితరులు ఉన్నారు.

# పాలేరు నుండి 'రైతు ఆశీర్వాద సభ'కు భారీగా తరలిరావాలి



ఖమ్మం : చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 10న శుక్రవారం (రేపు) మధ్యాహ్నాం 2 గంటలకు నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు మన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వందే మాత రం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య--ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తదితర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు.సమీక్ష సందర్భ ంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం అమలు, టీబీ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, స్క్రీనింగ్ క్యాంపులు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరుపై గవర్నర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, టీబీ నిర్మూలనకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమల య్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్నచిన్న లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరిపాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.సమీక్షలో సమర్పించిన వివరాలను పరిశీలిస్తే ప్రతి రంగంలో మరింత నాణ్యత, సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచి ంచారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న గవర్నర్, ఈ ప్రాంతం పత్తి సాగుకు ప్రసిద్ధి చెందినందున రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు. పాలనలో పారదర్శకత అత్యంత కీలకమని, పారదర్శక వ్యవస్థ వల్ల ప్రజలకు, రైతులకు, ప్రభుత్వానికి సమానంగా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) యుగంలోకి అడుగుపెట్టిందని పేర్కొంటూ, ఏఐ అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. భవిష్యత్తులో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, దానిని భయపడాల్సిన అవసరం లేదని, ఏఐని మనిషి సృష్టించాడనే విషయాన్ని గుర్తుంచుకొని, దానిని సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించుకుని పరి పాలన, సేవల నాణ్యతను మరింత మెరుగుప రచుకో వాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో, ప్రతి రంగానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గవర్నర్ పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తున్న తీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. వర్షాకాలంలో సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో అత్యవసర మౌలిక వసతులు, మరమ్మతులు, డ్రైనేజీ తదితర పనుల కోసం ప్రతి జిల్లాకు రూ. కోటి వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి హాస్టల్‌లో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, వేడి నీటి సదుపాయం, డ్రైనేజీ నిర్వహ ణ, విద్యుత్ భద్రత, వంటశాలలు, మరుగుదొడ్ల పరిశు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశి ంచారు. పైకప్పుల లీకేజీలు, దెబ్బతిన్న భవనాలు, నీటి సరఫరా, డ్రైనేజీ తదితర పెండింగ్ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. హాస్టళ్లలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రి, అత్యవసర వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర నిధులను పారదర్శకంగా, అవసరాలకు అనుగుణంగా వినియోగించి, విద్యార్థులకు సురక్షిత మైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్లను ఆదేశించిన

మంత్రి, "హాస్టళ్లలో చదువుతున్న ప్రతి విద్యార్థి భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రగతి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేసి, హనుమకొండ, వరంగల్ జిల్లాలను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాలుగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లాల ఆదనపు కలెక్టర్లు రవి సంధ్యారాణి, వరంగల్ డీసీపీ ధారా కవిత, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత

మత్తు పదార్థాల నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చి, డ్రగ్స్ రహిత భారత్ -- డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ ఐడీఓసీ (కలెక్టరేట్)కు చేరుకున్న గవర్నర్‌కు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ అభియాన్ -- డ్రగ్స్ రహిత తెలంగాణ" కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని చేపట్టిన సంతకాల సేకరణలో గవర్నర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే లు సంతకాలు చేశారు. అనంతరం విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి "నషా ముక్త్ భారత్" ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ నిర్మూలనకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా తెలంగాణ ఎక్సైజ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, పోలీస్, జిల్లా మహికా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకూ నిర్వహించిన ర్యాలీని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" సామాజిక చైతన్య ఉద్యమంగా మారాలని అన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం, ప్రతి సమాజం, ప్రతి వ్యక్తి బాధ్యత అని స్పష్టం చేశారు. "మా ఇంట్లో మత్తు పదార్థాలకు చోటు లేదు" అనే సంకల్పాన్ని ప్రతి కుటుంబం చేసుకుంటే సమాజం మొత్తం మత్తు రహితంగా మారుతుందని గవర్నర్ పేర్కొన్నారు. మార్పు ఎప్పుడూ మన నుంచే ప్రారంభం కావాలని, ప్రతి ఒక్కరూ ముందుగా తాము మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజాన్ని కూడా ఆ దిశగా నడిపించాలని సూచించారు. దేశ భవిష్యత్తు అయిన యువత అత్యధిక సంఖ్యలో ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన గవర్నర్, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా మత్తు వ్యసనాలకు దూరంగా




ఉంచవచ్చని అన్నారు. "ఆటలు ఆడించండి... మత్తును పారదోలండి" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. తాను గవర్నర్‌గా ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో "ఆటలు ఆడించండి -- మత్తును తరిమికొట్టండి -- హిమాచల్‌ను కాపాడండి" అనే నినాదంతో విజయవంతంగా ప్రజా చైతన్యం కల్పించామని గుర్తుచేసిన ఆయన, అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ ప్రతి జిల్లాలో ఈ ఉద్యమాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో చొరవ చూపుతున్న గౌరవ ముఖ్యమంత్రి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. మన జిల్లా మత్తు రహిత జిల్లాగా, తెలంగాణ మత్తు రహిత రాష్ట్రంగా, భారత్ మత్తు రహిత దేశంగా అవతరించేందుకు ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. "నా దేశాన్ని మత్తు రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు నా శక్తి మేరకు సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను" అనే ప్రతిజ్ఞతో ముందుకు సాగాలని గవర్నర్ కోరారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా "నషా ముక్త్ భారత్ అభియాన్" దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా విచ్చేసి యువతకు స్ఫూర్తిదాయక సందేశం ఇవ్వడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గవర్నర్ సందేశం మత్తు పదార్థాల నిర్మూలన ఉద్యమానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి గవర్నర్ నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించి, మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, జిడబ్లుఎంసి కమిషనర్ వెంకన్న, ప్రజాప్రతినిధులు, అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, వై వి గణేష్, డిసిపి ధార కవిత, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com